పక్కాగా విధులు నిర్వర్తించడంతో తుఫాను నష్టాలకు అడ్డుకట్ట

- 80 శాతం సబ్సిడీతో ఆర్‌బికెల్లో ప్రత్యామ్నాయ పంట విత్తనాలు - ప్రకృతి వ్యవసాయంకు అత్యంత ప్రాధాన్యం - జిల్లా రైతు సలహా మండలి సమావేశంలో జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులు

చిత్తూరు, డిసెంబర్ 16 ప్రభాతవార్త: తుఫాను ముందస్తు హెచ్చరికలను జిల్లా యంత్రాంగం ముందస్తు హెచ్చరించడంతో చాలా వరకు నష్టం నివారించడానికి అవకాశం ఏర్పడిందని, తుఫాను ప్రభావిత గ్రామాల్లో అధికారులు అద్భుతంగా విధులు నిర్వర్తించారని జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు కితాబునిచ్చారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశంలో శుక్రవారం జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో జడ్పీ ఛైర్మన్ మాట్లాడుతూ తుఫాను ప్రభావంతో ఏ పంటకు నష్టం జరిగినా పరిహారం చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఈ మేరకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఈక్రెపై, ఈక్రాప్ బుకింగ్ చేసుకోని రైతులకు సైతం తగిన న్యాయం చేయడం జరుగుతుందన్నారు. కలెక్టర్ హరి నారాయణన్ మాట్లాడుతూ ఆర్‌బికె పరిధిలోని రైతులు పంట నష్టంను నమోదు చేసుకోకుంటే రైతు భరోసా కేంద్రాల్లో వున్న వ్యవసాయ సలహా మండలి సభ్యుల దృష్టికి తీసుకెళ్ళాలన్నారు. అలాగే ప్రత్యామ్నాయ పంటల సాగు కోసం ప్రభుత్వం 80 శాతం సబ్సిడీతో రైతులకు విత్తనాలు పంపిణీ చేస్తుందన్నారు. ఆర్‌బికె వ్యవస్థ పక్కాగా విధులు నిర్వర్తిస్తుండటంతో రైతుల కష్టాలు చాలా వరకు తగ్గుముఖం పట్టాయన్నారు. సెంద్రీయ వ్యవసాయం చేసే రైతులు గ్రూపులుగా ఏర్పడటానికి విధి విధానాలు ఖరారు చేయడం జరిగిందన్నారు. ట్రాన్స్‌కో ఎస్ఇ శ్రీహరి మాట్లాడుతూ తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న ట్రాన్స్‌ఫార్మర్లను ఇప్పటికే రీప్లేస్ చేయడం జరిగిందని, కొన్ని ప్రాంతాల్లో స్తంభాలను రీప్లేస్ చేయాల్సి వుందని వీటిని త్వరలో పూర్తి చేయడానికి చర్యలు తీసుకొంటున్నా మన్నారు. జిల్లా ఉద్యానవన అధికారి మధుసూధన్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో మామిడి రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, రానున్న మామిడి సీజన్‌లో మంచి ఉత్పత్తులు సాధించానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు సకాలంలో అందించడం జరుగుతుందని జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ పేర్కొన్నారు. ఈ సమావేశంలో సెరికల్చర్ అధికారి శోభారాణి, లీడ్ బ్యాంకు మేనేజర్ శేషగిరిరావు, పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

లక్ష్యం ఘనం... ఆచరణ శూన్యం!

- 14 వేల హెక్టార్లకు రిజిస్ట్రేషన్లు
- మెటీరియల్ సరఫరా మాత్రం వెయ్యి హెక్టార్లకు మాత్రమే
- డ్రిప్ పరికరాలు సరఫరాకు ముందుకు రాని కంపెనీలు



చిత్తూరు, డిసెంబర్ 16 ప్రభాతవార్త: జిల్లాలో 'పర్ డ్రాప్ మోర్ క్రాప్' అనే నినాదంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న బిందు, తుంపర సేద్యం లక్ష్యాలు నీరుగారిపోతున్నాయి. పొలాల్లో బిందు, తుంపర సేద్యం పరికరాలు అమర్చుకొంటే తక్కువ నీటి వినియోగంతో ఎక్కువ విస్తీర్ణంలలో పంట సాగు చేసుకోవచ్చని భావిస్తున్న రైతులకు ఫలితం మాత్రం ఆశించిన స్థాయిలో దక్కలేదు. జిల్లాలోని రైతులకు డ్రిప్ పరికరాలు పంపిణీ చేసే కొన్ని కంపెనీలు ఈ పథకంపై పెద్దగా ఆసక్తి చూపకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. జిల్లాలో బిందు, తుంపర సేద్యం పరికరాలు అమర్చుకొని లాభసాటి వ్యవసాయం చేయడానికి 14 వేల హెక్టార్ల విస్తీర్ణంలో రిజిస్ట్రేషన్లు చేసుకొంటే ఇప్పటి వరకు డ్రిప్ పరికరాలు సరఫరా చేసే కంపెనీలు కేవలం వెయ్యి హెక్టార్ల విస్తీర్ణంలో మాత్రమే రైతుల పొలాల్లో పరికరాలు అమర్చి పూర్తి చేశాయి. జిల్లాలో బిందు, తుంపర సేద్యంతో రైతులకు తక్కువ నీటి వినియోగంతో ఎక్కువ పంట సాగు చేయడానికి 'ప్రధానమంత్రి క్రిషి సించాయి యోజన (పిఎంకెఎస్‌వై) -మైక్రో ఇరిగేషన్ అండర్ పర్ డ్రాప్' కార్యక్రమం అమలు చేస్తోంది. ఈ పథకం కింద డ్రిప్ పరికరాలు అమర్చుకొనే రైతుకు 5 ఎకరాల విస్తీర్ణం కంటే తక్కువ పొలం వుంటే 90 శాతం సబ్సిడీతో 2.18 లక్షల రూపాయలు మించకుండా ప్రభుత్వం సబ్సిడీ మంజూరు చేస్తుంది. అలాగే 5 నుండి 10 ఎకరాల మధ్య పొలం వున్న రైతుకు ప్రభుత్వం 70 శాతం సబ్సిడీతో 3.46 లక్షల రూపాయల సబ్సిడీ మించకుండా నిధులను మంజూరు చేస్తోంది. 5 ఎకరాల విస్తీర్ణంలోపు పొలాలు వున్న రైతులు మిగిలిన 10 శాతం మొత్తం, 5-10 ఎకరాల మధ్య వున్న రైతులు మిగిలిన 30 శాతం నిధులను డ్రిప్ కంపెనీల పేరిట డిడి తీసి సమర్పించాల్సి వుంటుంది. ఈ ప్రక్రియ పూర్తయిన అనంతరం ఉద్యానవనశాఖ అధికారులు, డ్రిప్ కంపెనీల ప్రతినిధులు దశల వారీగా పొలాలను పరిశీలించి డ్రిప్ పరికరాలను ఏర్పాటుకు చర్యలు తీసుకొంటారు. ఈ కార్యక్రమం కింద జిల్లాలోని 15,298 మంది రైతులు 14,640.56 హెక్టార్ల విస్తీర్ణంలో డ్రిప్ పరికరాలు అమర్చుకోవాలని భావించి ఉద్యానశాఖ ద్వారా రిజిస్ట్రేషన్లు చేసుకొన్నారు. ఇందులో ఉద్యాన శాఖ అధికారులు, డ్రిప్ పరికరాలు సరఫరా చేసే కంపెనీలు 7,579 మంది రైతులకు సంబంధించిన 6,994.74 హెక్టార్ల పొలాలను ప్రాథమికంగా పరిశీలించి పూర్తి చేశారు. అలాగే 7,373 మంది రైతులకు సంబంధించిన 6,804.61 హెక్టార్ల పొలాలను డ్రిప్ పరికరాలు సరఫరా చేసే కంపెనీలు బెంచ్ మార్క్ సర్వే జనరేట్ చేసి పూర్తి చేశారు. అలాగే డ్రిప్ పరికరాలు సరఫరా చేసే కంపెనీలు 3,649 మంది రైతుల నుండి 3,214.42 హెక్టార్ల విస్తీర్ణంలో డ్రిప్ పరికాలు అమర్చడానికి సబ్సిడీ నిధులు పోను మిగిలిన 10, 30 శాతం నిధులను వసూలు చేసుకొన్నారు. ఈ మేరకు ఉద్యానశాఖ 3,337 మంది రైతులకు సంబంధించి 2,915.61 హెక్టార్ల విస్తీర్ణంలో డ్రిప్ పరికరాలు అమర్చడానికి అడ్మినిస్ట్రేషన్ మంజూరులు ఇచ్చింది. అలాగే 2,416 మంది రైతులకు 2,099.31 హెక్టార్ల విస్తీర్ణంలో బిందు, తుంపర సేద్యం పరికరాలు అమర్చడానికి రైతులకు శాంక్షన్ ప్రొసిడింగ్స్‌ను జారీ చేసింది. అయితే ఇప్పటి వరకు డ్రిప్ పరిసకాలు సరఫరా చేసే కంపెనీలు జిల్లాలో 1,476 మంది రైతులకు 1,219.92 హెక్టార్ల విస్తీర్ణంలో మాత్రమే డ్రిప్ పరికరాలు అమర్చి పూర్తి చేశారు. జిల్లాలో రైతుల పొలాల్లో డ్రిప్ పరికరాలు అమర్చడానికి ప్రభుత్వం 37 కంపెనీలకు అనుమతులు ఇచ్చినప్పటికీ ఈ కంపెనీల్లో అత్యధిక కంపెనీలు ఈ పథకం అమలుపై తగిన శ్రద్ధ చూపకపోవడంతో డ్రిప్ పరికరాలు ఆశించిన స్థాయిలో అమర్చడం లేదని ఆరోపణలు వున్నాయి. జిల్లాలో ఉద్యానశాఖ అధికారులు సక్రమంగా డ్రిప్ పరికరాలు అమర్చని కంపెనీలను గుర్తించి వున్న వాటిలో మెరుగైన కంపెనీలుగా 24 కంపెనీలను ఎంపిక చేసి వారికి జిల్లాలో రైతులు బిందు, తుంపర సేద్యం పరికరాలు ఏర్పాటుకు రిజిస్ట్రేషన్ చేసుకొన్న వివరాలను అందించింది. అయితే ఇందులో ప్రస్తుతం ఐదు కంపెనీలు మాత్రమే జిల్లాలో డ్రిప్ పరికరాల ఏర్పాటుకు ఆసక్తి చూపిస్తుండటంతో తక్కువ విస్తీర్ణంలో మాత్రం డ్రిప్ పరికరాల ఏర్పాటు ప్రక్రియ సాగుతుంది. ప్రభుత్వం అనుమతి ఇచ్చిన అన్ని కంపెనీలను రైతులు రిజిస్ట్రేషన్ చేసుకొన్న భూముల్లో డ్రిప్ పరికరాలు అమర్చాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తే జిల్లాలో డ్రిప్ పరికరాల ఏర్పాటు ప్రక్రియ వేగవంతం అయ్యే అవకాశం కన్పిస్తుంది.

విద్యుత్‌ఘాతంతో ఏనుగు మృతి

- పది రోజుల్లోనే రెండు ఏనుగులు మృత్యువాత

విద్యుత్‌ఘాతంతో మృతి చెందిన ఏనుగు

బంగారుపాళ్యం, డిసెంబర్ 16 ప్రభాతవార్త: విద్యుత్ ఘాతంతో పొదలమడుగు గ్రామ సమీపంలోని మామిడి తోటలో ఓ ఏనుగు మృతి చెందింది. పది రోజుల వ్యవధిలోనే మండల పరిధిలో రెండు ఏనుగులు మృత్యువాత పడ్డాయి. ఈ నెల 6వ తేదీన మొగిలివారిపల్లి అటవీ ప్రాంతంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను పెకిలించబోయి విద్యుత్‌షాక్‌కు గురై ఓ ఏనుగు మృతి చెందింది. శుక్రవారం తెల్లవారు జాము పొదలమడుగు మామిడి తోటలో వున్న బోరు మోటర్‌ను ధ్వంసం చేస్తున్న సమయంలో విద్యుత్ ఘాతంకు గురైన ఓ ఆడ ఏనుగు మృత్యువాత పడింది. గ్రామానికి చెందిన చిన్నబ్బ మందడి వ్యవసాయ సాగు కోసం మామిడి తోటలో బోరు వేసి విద్యుత్ మోటరు అమర్చాడు. సమీప అటవీ ప్రాంతం నుండి ఏనుగుల గుంపు నుండి ఓ ఏనుగు మామిడి తోట వైపు వచ్చి బోరు మోటరును ధ్వంసం చేయడానికి ప్రయత్నించింది. ఆసమయంలో బోరు మోటరుకు విద్యుత్ సరఫరా వుండటంతో విద్యుత్ వైర్లు ఏనుగుకు తాకడంతో విద్యుత్‌ఘాతంకు లోనై ఏనుగు అక్కడిక్కడే మృతి చెందింది. ఈ సంఘటన తెలిసిన వెంటనే గ్రామస్తులు అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. పలమనేరు ఎఫ్‌ఆర్‌ఓ నయింఆలీ, చిత్తూరు ఎఫ్‌ఆర్‌ఓ బాలకృష్ణారెడ్డి, స్క్వాడ్ ఎఫ్‌ఆర్‌ఓ వెంకట రమణలు తమ సిబ్బందితో పొదలమడుగుకు చేరుకొని మృతి చెందిన ఏనుగును పరిశీలించారు. అనంతరం జిల్లా అటవీశాఖ అధికారి చైతన్యకుమార్‌రెడ్డి మృతి చెందిన ఏనుగు సంఘటనా స్థలంకు చేరుకొని జరిగిన విషయంను పరిశీలించారు. పది రోజుల్లోనే మరో ఏనుగు మృతి చెందడం బాధాకరమని జిల్లా అటవీశాఖ అధికారి తెలిపారు. ఏనుగుల గుంపును అటవీ వైపుకు తరలించడానికి సిబ్బంది నిత్యం ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. అయినా ఏనుగుల గుంపు పంట పొలాలపై పడి పంటలను ధ్వంసం చేస్తూ విద్యుత్‌ఘాతానికి గురై మృత్యువాత పడుతున్నారని పేర్కొన్నారు. సాయంత్రం తిరుపతి ఎస్వీ జూకు చెందిన డాక్టర్ తోయిబాసింగ్ తమ సిబ్బందితో పొదలమడుగు చేరుకొని స్థానిక పశువైద్యాధికారి డాక్టర్ మోహన్‌బాబు సహకారంతో మృతి చెందిన ఏనుగుకు పోస్టుమార్టం నిర్వహించారు.

వైకాపా పాలనలో రాష్ట్రం సర్వనాశనం!

-చంద్రగిరి టిడిపి ఇన్‌ఛార్జ్ పులివర్తి నాని

తిరుచానూరు,డిసెంబర్ 16 ప్రభాతవార్త: గత మూడున్నరేళ్ల వైకాపా పాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో సర్వనాశనం అయిందని టిడిపి సీనియర్ నేత,చంద్రగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పులివర్తి నాని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి ఆధ్వర్యంలో చేపట్టిన 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తిరుచానూరు పంచాయితీలో గడప గడపకు వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియచేసే కార్యక్రమం నాని చేపట్టారు.ఈ సందర్భంగా చైతన్యపురం,తారకరామ కాలనీలలో ఆయన పర్యటిం చారు. ప్రజలు ఆయనకు బాణా సంచాలు పేల్చి ఘన స్వాగతం పలికి,గజమాలతో సత్కరించారు. టిడిపి చేపట్టిన ఈ కార్యక్రమానికి ప్రజల నుండి అశేష స్పందన లభించింది.ఈ రాష్ట్ర ప్రభుత్వం మూడున్నరేళ్లలో తాను అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వలన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అలాగే గత టిడిపి పాలనకు,ఇప్పటి వైకాపా పాలనకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలకు సవివరంగా విశదీకరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వంలో చైతన్యపురంలో 75 లక్షలు ఖర్చు చేసి డ్రైనేజీ వ్యవస్థకు నాంది పలికామని,తర్వాత వచ్చిన వైసిపి ప్రభుత్వం పనులు పూర్తి చేయకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని మండిపడ్డారు.ఇదిలా ఉంటే ఇసుక మాఫియా రాజ్యమేలుతున్నా,పోలీసులు తమకు పట్టనట్లు వ్యవహరించడం బాధాకర మన్నారు. రాబోయేది టిడిపి ప్రభుత్వమేనని, రాగానే ప్రతి సమస్యను పరిష్కరించడానికి తాను కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి తిరుపతి రూరల్ మండల అధ్యక్షుడు ఈశ్వర్‌రెడ్డి,నాయకులు అమిలినేని మధు, గోపినాథ్, భాస్కర్‌రెడ్డి, సురేంద్రనాయుడు, తిరుచానూరు గ్రామ కమిటీ అధ్యక్షుడు కిషోర్, మునిరత్నంరెడ్డి, హరిరామ్,డిస్కో శివ, అరుణాచలం, సాల్మన్‌రాజు, ఖలీమ్, వాసు, సుబ్బయ్య, రంజిత్, జయకుమార్, జీవన్, మహిళలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నాసిరకంగా పుత్తూరు-చెన్నై... జాతీయ రహదారి పనులు...!

-ఆరునెలలకే గుంతల మయం -నాణ్యతను పాటించని కాంట్రాక్టర్లు
-డబుల్ లెయర్ తారును మరిచారు -మండిపడుతున్న వాహనచోదకులు

పుత్తూరు-చెన్నై జాతీయ రహదారిలోని నారాయణవనం వద్ద ఏర్పడిన గుంతలు

నారాయణవనం, డిసెంబర్ 16 ప్రభాతవార్త : పుత్తూరు నుంచి ఊతకోట వరకు ఉన్న జాతీయ రహదారికి మరమ్మతు పనులు చేపట్టడం కోసం ఈ ఏడాది ఫిబ్రవరిలో కేంద్ర ప్రభుత్వం సుమారు 50 కోట్ల రూపాయలను విడుదల చేసింది. ఈ నిధులతో సుమారు 40 కిలోమీటరు వరకు ఆధునూతనమైన పద్ధతిలో ఈ మరమ్మతు పనులను చేయాలి. ఆధునూతన పద్ధతిలో రహదారిపై కంకరపోసిన తర్వాత డబుల్ లేయర్ తారుతో తొకి ్కంచాలి. ఇలా రహదారిని నిర్మించడం వల్ల రోడ్డుకు గట్టి దనం ఏర్పడడం వల్ల త్వరగా మరమ్మతుకు గురికాదు. కాంట్రాక్టర్‌ని పొందిన సుఖన్య సంస్థ మాత్రం కంకరపోసి ఆ తర్వాత ఒక లేయర్‌తో మాత్రమే తారును పోశారు. అయితే ఇందులో నాణ్యతను సంబందిత కాంట్రాక్టర్ పాటించకపోవడంతో ఆరునెలలకే నేషనల్ హైవేపై కంకరరాళ్లు తేలింది. దీంతో పుత్తూరు బైపాస్ నుంచి నాగలాపురం వరకు హైవేపై అక్కడ అక్కడ పెద్దపెద్ద గుంతలు ఏర్పడింది. దీంతో వాహనచోదకులు గుంతలను గమనించకుండా వాహనాలను గుంతల్లో వదలడంతో ప్రమాదాల భారిన పడుతునానఱు. దీనిపై వాహనచోదకులు ఇటు హైవే అధికారులను అటు కాంట్రాక్టర్‌కి శాపాలు పెడుతున్నారు. ఈ కాంట్రాక్టర్‌ని చిత్తూరు చెందిన జెఎంసి ముందు కాంట్రాక్టు దక్కింది. ఈ కాంట్రాక్ట్‌ని తమిళనాడుకు చెందిన సుకన్య సంస్థకు కట్టబెట్టారు. పనులను చేసే సమయంలో కాంట్రాక్ట్ నాణ్యతను పాటించలేదనే అనుమానం కలుగుతుంది. మరమ్మతు పనులు పూర్తి చేసిన ఆరునెలలకే తారు, కంకరాళ్లు లేచిపోవడం, రోడ్డు ఒక పక్కకు ఒరిగిపోవడం, ప్రస్తుతం కురుస్తున్న వర్షంతో పుత్తూరు నుంచి ఊతకోట వరకు పెద్ద పెద్ద గుంతలు ఏర్పడింది. రహదారిపై గుంతలు ఏర్పడిన విషయం తెలుసుకున్న వాహనచోదకులు ఈ మార్గంలో కాకుండా తిరుత్తణి మీదుగా చెన్నైకి వెలుతున్నారు. తిరుత్తణి మీదుగా చెన్నైకి దూరమైనప్పటికి ఊతుకోట మీదుగా ఈ రోడ్డుపై రావడానికి అయిష్టపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు అధికారులు స్పందించి చర్యలు తీసుకోవడంతో పాటు మరమ్మతు పనులను చేయాలని డిమా ండ్ చేస్తున్నారు.

ఇరు గ్రామాల మధ్య స్మశానస్థలం వివాదం!

-పుణ్యసముద్రం రోడ్డు వద్ద శవంతో ధర్నా -ఐదారు గంటలకు పైగా తీవ్ర ఉద్రిక్తత

రోడ్డుపై శవంతో బైఠాయించిన కుటుంబసభ్యులు

ఇరు గ్రామాలకు చెందిన వారితో చర్చిస్తున్న ఆర్డీఓ

తవణంపల్లె, డిసెంబర్ 16 ప్రభాతవార్త: తమ రెవెన్యూ గ్రామ పరిధిలోని వాగు పొరంబోకు స్థలంలో శవాన్ని ఖననం చేయరాదంటూ గ్రామస్థులు అడ్డుకోవడంతో శవాన్ని రోడ్డుపై వుంచి బైఠాయించి ఆందోళనకు పూనుకున్న సంఘటనతో సుమారు ఐదారు గంటల పాటు తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఈసంఘటన మండలంలోని పుణ్యసముద్రం గ్రామం వద్ద శుక్రవారం సాయంత్రం చోటు చేసుకుంది. సంఘటనకు సంభందించి వివరాలిలావున్నాయి. మండలంలోని సిద్దపల్లె దళితవాడకు చెందిన ఓ వ్యక్తి శుక్రవారం మృతి చెందాడు. మృతదేహాన్ని ఖననం చేసేందుకు గ్రామ సమీపంలోని పుణ్యసముద్రం గ్రామ రెవెన్యూ గ్రామానికి చెందిన చిత్తూరు-కాణిపాకం రోడ్డు పక్కనున్న వాగు పొరంబోకు స్థలం వద్ద గోతిని తీసి అక్కడకు మృతుని కుటుంబ సభ్యులు, బంధువులు సాయంత్రం సుమారు 4 గంటలకు మృతదేహాన్ని తీసుకెళ్ళారు. అయితే ఆస్థలంలో గత కొన్నేళ్ళ క్రితం తమ గ్రామానికి చెందిన కొంత మందికి ఇంటి పట్టాలు అధికారులు మంజూరు చేసి వున్నందున శవాన్ని ఇక్కడ ఖననం చేయరాదంటూ పుణ్యసముద్రం గ్రామస్థులు అడ్డుకున్నారు. దీనితో వివాదం చెలరేగడంతో మృతుని కుటుంబసభ్యులు, బంధువులు శవాన్ని చిత్తూరు-కాణిపాకం రోడ్డుపై వుంచి శవం ముందు బైఠాయించి ఆందోళనకు పూనుకున్నారు. ఈవిషయం తెలుసుకున్న వెంటనే చిత్తూరు ఆర్డీఓ రేణుక, డీఎస్పీ శ్రీనివాసమూర్తి, సీఐలు మద్దయ్యాచ్చారి, నరసింహరాజు, స్థానిక తహశీల్దార్ సుశీల, డీటీలు జయంతి, రమణలు అక్కడకు చేరుకుని ఇరు గ్రామస్థులతో రాత్రి వరకు చర్చించారు. అయితే తమ పూర్వీకులను కూడా ఈ స్థలంలోనే ఖననం చేసినందున ఎట్టి పరిస్థితుల్లోనూ ఇక్కడే శవాన్ని ఖననం చేసి తీరుతామని,ఈవిషయంలోతమకు న్యాయం జరిగే వరకు ఇక్కడే ఆందోళన నిర్వహిస్తామని మృతుని కుటుంబసభ్యులు, బంధువులు బీష్మించుకుని కూర్చున్నారు. దీనితో పట్నం రెవెన్యూకు చెందిన సిద్దంపల్లె గ్రామస్థుల శవాన్ని పుణ్యసముద్రం రెవెన్యూ గ్రామానికి చెందిన స్థలంలో ఖననం చేయడానికి తాము ఒప్పుకోమని పుణ్యసముద్రం గ్రామస్థు లు అధికారులకు ఖరాఖండిగా తేల్చిచెప్పారు. దీనితో ఇరు గ్రామస్థులతో చిత్తూరు ఆర్డీఓ రేణుక, డీఎస్పీ శ్రీనివాసమూర్తి, తహశీల్దార్ సుశీలలు సుదీర్ఘంగా చర్చలు

-రైల్వే బోర్డ్ ఛైర్మన్‌కు ఎంపిలు వినతి - సమస్యను సిఎం జగన్‌కు వివరించిన మంత్రి రోజా

కామ్‌రాజ్ నగర్‌లో ప్రహారీ గోడ...

నిర్మాణాన్ని నిలిపివేయాలి

రైల్వే బోర్డు ఛైర్మన్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎంపిలు

సిఎంకు సమస్యను వివరిస్తున్న మంత్రి రోజా

పుత్తూరు, డిసెంబరు 16 ప్రభాతవార్త : పట్టణంలోని గేట్‌పుత్తూరు కామరాజ్ నగర్ ప్రాంతంలో దక్షిణ రైల్వే శాఖాధికారులు తలపెట్టిన ప్రహారీ గోడ నిర్మాణాన్ని నిలిపివేయాలని చిత్తూరు ఎంపి రెడ్డెప్ప, తిరుపతి ఎంపి గురుమూర్తి ఇద్దరూ శుక్రవారం ఢిల్లీలో రైల్వే బోర్డు ఛైర్మన్ వి.కె.త్రిపాఠికి విజ్ఞప్తి చేశారు. కామరాజ్‌నగర్ ప్రాంతంలో రైల్వే శాఖ, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా ఉమ్మడి సర్వే నిర్వహించాలని అంత వరకూ నిర్మాణాన్ని నిలిపివేయాలని ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు.వారు మాట్లాడు తూ దశాబ్దాలుగా స్థానికులు నివశిస్తున్న ప్రాంతం రైల్వే శాఖకు చెందినదని, అందువల్ల ఆ స్థలాన్ని ఖాళీ చేయాలని, లేని పక్షంలో తగిన చర్యలు చేపడతామని రైల్వే అధికారులు 15 రోజుల గడువుతో అక్కడ నివశిస్తున్న వారికి నోటీసులు ఇచ్చారని తెలిపారు. దీంతో ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారని తెలిపారు. 1921వ సంవత్సరం నుంచి 200/3 సర్వే నెంబరులోని కామ్‌రాజ్‌నగర్ ప్రాంతంలో 1656 చదరపు మీటర్ల వైశాల్యంలో వెయ్యి మందికి పైగా ప్రజలు స్థిర నివాసం ఏర్పరుచుకుని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ పథకాలను పొందుతూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. మతపరమైన నిర్మాణాలు కూడా ఈ స్థలంలో వున్నాయన్నారు. ఈ నేపథ్యంలో రైల్వే రికార్డుల ప్రకారం ఈ స్థలం తమదంటూ రైల్వే అధికారులు నోటీసులు జారీ చేశారన్నారు. స్థానికుల మనోభావాలతో ముడిపడి వున్న ఈ అంశంలో జాయింట్ సర్వే నిర్వహించే వారకూ యధాతథ స్థితిని కొనసాగించాలని తెలిపారు.

సిఎం దృష్టికి రైల్వే బాధితుల సమస్య : మంత్రి ఆర్.కె.రోజా

రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్.కె.రోజా కామ్‌రాజ్‌నగర్ రైల్వే బాధితుల సమస్యలను శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సమీక్ష సమావేశం సందర్భంగా విజయవాడలో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. రైల్వే శాఖాధికారులు ఇచ్చిన నోటీసులను సిఎంకు చూపించారు. ప్రజల ఆందోళనను వివరించారు.

టీచర్ల బదిలీలకు... కసరత్తు ప్రారంభం

- బదిలీల్లో ప్రాధాన్యత కోసం టీచర్లకు మెడకల్ బోర్డుకు సిఫార్సు

చిత్తూరు, డిసెంబర్ 16 ప్రభాతవార్త: ప్రభుత్వ టీచర్ల బదిలీ షెడ్యూల్ ఖరారు చేయడంతో జిల్లాలో ఉపాధ్యాయుల బదిలీలను పక్కాగా చేపట్టి పూర్తి చేయడానికి జిల్లా విద్యాశాఖ అధికారి విజయేంద్రరారు ఆధ్వర్యంలో కసరత్తు ప్రారంభమైంది. ఆరోగ్య సమస్యలపై ఉపాధ్యాయులు బదిలీల్లో ప్రాధాన్యత పొందడానికి డిఇఓ కార్యాలయంలో శుక్రవారం నుండి ఓ హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేశారు. ఆరోగ్య సమస్యలపై బదిలీల్లో ప్రాధాన్యత కోసం ఈ హెల్ప్ డెస్క్‌లో పేర్లు నమోదు చేసుకొంటే ఈ హెల్ప్ డెస్క్ నుండి జిల్లా మెడికల్ బోర్డుకు సిఫార్సు చేయబడుతుంది. ఆ మేరకు ఉపాధ్యాయులు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోని మెడికల్ బోర్డుకు వెళ్ళి సర్టిఫికేట్లు తీసుకొని బదిలీ దరఖాస్తుల్లో జత చేయాల్సి వుంటుంది. అలాగే జిల్లాలో ప్రస్తుతం వున్న ఉపాధ్యాయ ఖాళీలతో పాటు బదిలీల అనంతరం ఏర్పడబోయే ఖాళీల వివరాలను ఆన్‌లైన్‌లో పక్కాగా నమోదు చేయడానికి శుక్రవారం చిత్తూరు, మదనపల్లి డివైఇఓల ఆధ్వర్యంలో ఎంఇఓలు, హెడ్మాస్టర్ల సమావేశం జరిగింది. ప్రభుత్వం ఉపాధ్యాయుల బదిలీ మార్గదర్శకాల్లో ఒకే పాఠశాలలో 8 సంవత్సరాలు విధులు పూర్తి చేసుకొన్న ఉపాధ్యాయులు, అలాగే ఒకే పాఠశాలలో 5 సంవత్సరాలు హెడ్మాస్టర్లుగా విధులు పూర్తి చేసుకొన్న వారిని తప్పనిసరిగా బదిలీ చేయాలని నిర్ధేశించింది. ఈ మేరకు ఇలా ఏర్పడే ఖాళీలను పక్కాగా గుర్తించి ఆన్‌లైన్‌లో రెండు రోజుల్లో నమోదు చేయాలని మండల విద్యాశాఖ అధికారులు, హెడ్మాస్టర్లను డివైఇఓలు ఆదేశించారు. అలాగే మండలాల్లో రీఅప్రెస్‌మెంట్ కింద ఎన్ని ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా వున్నాయి! పాఠశాలల్లో ప్రస్తుతం ఖాళీగా వున్న ఉపాధ్యాయుల పోస్టుల వివరాలు, ఒకే పాఠశాలలో ఉపాధ్యాయులు 8 సంవత్సరాలు పూర్తి చేసుకొన్న పోస్టుల వివరాలు, ఒకే పాఠశాలలో హెడ్మాస్టర్లు 5 సంవత్సరాలు పూర్తి చేసుకొన్న వారి వివరాలను పక్కాగా సేకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో పాటు జిల్లా విద్యాశాఖ పరిశీలన కోసం ఒక హార్డ్ కాపీని డిఇఓ కార్యాలయంలో సమర్పిం చాలని డిఇఓ విజయేంద్రరావు ఆదేశించారు.

రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు మెరుగైన సేవలు

-జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మెన్ రఘునాథరెడ్డి

తిరుపతిరూరల్, డిసెంబర్ 16 ప్రభాతవార్త: దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు అన్ని రకాల సేవలు అందిస్తుందని జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మెన్ రఘునాథరెడ్డి తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో సమావేశ మందిరములో జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశంలో ఆయ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో రఘునాథరెడ్డి మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో రైతుల సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి గ్రామంలో రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు వ్యవసాయానికి సంబంధించి అన్ని రకాల సేవలను గ్రామస్థాయిలోనే అందజేయడంతో రైతులు అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతారన్నారు. రైతులకు ఇన

వాతావరణంలో మార్పులకు కారణం ప్రకృతి చిన్నాభిన్నమే

- ద్రవిడ వర్సిటీ వి.సి. ఆచార్య రామకృష్ణ - కల్పతరూహ 50రోజుల మొక్కల పెంపకం ప్రారంభం

కుప్పం, డిసెంబర్ 16 ప్రభాతవార్త :

వాతావరణంలో మార్పులకు మానవుడు ప్రకృతిని చిన్నాభిన్నం చేయడమే కారణమని ద్రవిడ వర్సిటీ ఉపకులపతి ఆచార్య తుమ్మల రామకృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ఆదేశాలతో ఎన్ఎస్ఎస్, బ్రహ్మకుమారీస్, జిల్లా అటవీశాఖ అధ్వర్యంలో కల్పతరూహ 50రోజుల సామూహిక మొక్కల పెంపకం కార్యక్రమాన్ని వర్సిటీలో ప్రారంభించి 500మొక్కలు నాటారు. ఈసందర్భంగా విసి మాట్లాడుతూ అకాల వర్షాలు, తుఫాన్ల భీభత్సాలకు కారణం మానవుడు చేసే తప్పిదాలే కారణమన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో ద్రవిడ వర్సిటీ పచ్చదనం మధ్య ఉండడం అదృష్టమన్నారు. జిల్లా అటవీశాఖాధికారి

చైతన్యకుమార్‌రెడ్డి మాట్లాడుతూ ప్రపంచం మొత్తం వాతావరణంలో మార్పులనేవి అత్యంత ప్రమాదకర విషయమన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాట డం, వాటిని సంరక్షించడం చేయాలన్నారు. ద్రవిడ వర్సిటీ స్వచ్ఛ క్యాంపస్‌లో దేశంలోనే తొమ్మిదవ స్థానంలో ఉందని మొదటి స్థానా నికి వచ్చేందుకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తా మన్నారు.అనంతరం గ్రీన్ కుప్పం సభ్యులను ఘనంగా సత్కరిం చారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య అనురాధ, రిజిస్ట్రార్ డా॥ వేణుగోపాల్‌రెడ్డి, ఆచార్య యశోద, ఎఫ్ఆర్వో మదన్‌మోహన్‌రెడ్డి, డిఆర్వోలు కృష్ణప్రసాద్, పుల్లయ్య, గ్రీన్ కుప్పం సభ్యులు పివి ఉపేంద్రకుమార్, మునస్వామి, డా॥ వరదరాజులు, వివేక్, రాజ్ తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్‌ను కలసిన మార్కెట్ కమిటీ చైర్మన్

పలమనేరు,డిసెంబర్ 16 ప్రభాతవార్త:

పలమనేరు మార్కెట్ కమిటీ చైర్మన్ హేమంత్‌కుమా ర్‌రెడ్డి శుక్రవారం గుంటూరులో ఎపి వ్యవసాయ మార్కెటింగ్ సంచా లకులు,కమీషనర్ రాహుల్ పాండేను కలవడం జరిగింది.ఈ మేరకు స్థానిక నాగమంగళం వద్ద 33 ఎకరాల స్థలంలో ఏర్పాటు కానున్న మార్కెట్ కమిటీకి సంబందించి సిఎఫ్ఎం ఎస్ పెండింగ్‌బిల్లులు,వి.కోట శివునికుప్పం నందు 8.09 ఎకరాలలో ఏర్పాటు కానున్న మార్కెట్ యార్డు నిర్మా ణం,పెద్దపంజాణి మండలంలోని రాయలపేట ఉప మార్కెట్ యార్డులో 11.53 ఎకరాలలో వాణిజ్యసముదాయం,మామిడి,టమోటదుకాణాలనిర్మాణం తదితర అంశాలు,అభివృద్ధి పనులపై మార్కెట్ కమిటీ చైర్మన్ కమీషనర్ దృష్టికి తీసుకువెళ్లి స్థానిక మార్కెట్ కమిటీ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

చెరువులలోకి నీరు చేరేలా కాజ్‌వే పనులు

రొంపిచెర్ల,డిసెంబర్ 16 ప్రభాతవార్త :

మండలంలోని చెరువులకు నీరు చేరేలా కాజ్‌వే పనులు చేపట్టినట్లు ఎంపీడీఓ రాజేంద్ర తెలిపారు. ఇటీ వల కురిసిన వర్షాలకు సప్లయి ఛానల్ నుంచి నీరు నేరుగా చెరువులకువెళుతున్నాయని చెప్పారు. అయితే కొన్ని చెరువులకు నీరు చేరకుండా డ్యాంల ద్వారా పక్కకు వెళుతుననట్లు వంటి చెరువులను గుర్తించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా బొమ్మయ్యగారిపల్లె, గానుగచింత,జాండ్లవారిపల్లె పంచాయతీ లలో పనులు చేపట్టామని తెలిపారు.తుపానులు వచ్చినపుడు నీరు నేరుగా చెరువులలోకి వెళ్లేలా చేశామని చెప్పారు. కార్యక్రమంలో జాండ్లవారిపల్లె సర్పంచి నాగిరెడ్డి,ప్రత్యేకాధికారి రెడ్డెప్ప అచ్చారి, పంచాయతీ కార్యద ర్శులు హరిబాబు,శివకుమార్‌లు పాల్గొన్నారు.

20న సీజ్ చేసిన వాహనాల వేలం

కుప్పంరూరల్, డిసెంబర్ 16 ప్రభాతవార్త :

వివిధ సెబ్ నేరాల్లో సీజ్ చేసిన వాహనాలను ఈనెల 20న కుప్పంలో బహిరంగ వేలం వేయనున్నట్లు సెబ్ సిఐ కిషోర్‌కుమార్ తెలిపారు. వేలంలో పాల్గొనేవారు ఈనెల 19లోగా డిపాజిట్ నగదు చెల్లించాలని అలాగే ఆధార్, పాన్‌కార్డు, జిఎస్టీ తప్పక కలిగి ఉండాలన్నారు. వేలంలో వాహనాలు పాడిన వెంటనే మొత్తం రుసుం చెల్లించి వాహనాలు స్వాధీనం చేసుకోవచ్చని తెలిపారు.

పాక్ విదేశాంగ మంత్రి వాఖ్యలు దారుణం : చిట్టిబాబు

చిత్తూరు, డిసెంబర్ 16 ప్రభాతవార్త:

పాకిస్తాన్ విదేశాంగ మంత్ర బివలాల్ భుట్టో న్యూయార్క్ యుఎన్ సెక్యూరిటీ కౌన్సిల్‌లో ప్రధాని నరేంద్రమోడి, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌పై చేసిన వాఖ్యలు దారుణమని జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి చిట్టిబాబు పేర్కొన్నారు. పాకిస్తాన్ ప్రపంచ ఉగ్రవాది ఓసామా బిన్ లాడెన్‌కు ఆశ్రయం కల్పించడంతో ఆ దేశంను ఉగ్రవాదులకు నిలయంగా మార్చిందని ఓ ప్రకటనలో ఆయన ఆరోపించారు. సరిహద్దు తీవ్రవాదంను ప్రోత్సహించడంతో 1971 డిసెంబర్ 16వ తేదీ పాకిస్థాన్‌కు పరాభవం ఎదురైన విషయం ప్రస్తుత పాక్ విదేశాంగ మంత్రికి గుర్తు రాలేదన్నారు. పాకిస్థాన్ ప్రపంచంలోని అన్ని దేశాలకు ఉగ్రవాదంను సరఫరా చేస్తోందని ఆరోపించారు. పాక్ విదేశాంగ మంత్రి చేసిన వాఖ్యలు సత్వరం ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

ధనుర్మాస పూజలు ప్రారంభం

కల్లూరు,డిసెంబర్ 16 ప్రభాతవార్త :

పులిచెర్ల మండలం దేవళంపేటలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయం లోశుక్రవారం నుంచి ధనుర్మాస పూజలు ప్రారంభమైనాయి. ఈసంద ర్భంగా నెల రోజుల పాటు ప్రత్యేక పూజలు, గోదాదేవి పూజలు నిర్వహి స్తామని అర్చకులు అనంత కుమారా చార్యులు తెలిపారు. శుక్రవా రం ఉదయం స్వామి వారికి, అమ్మవారికి అభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా అలంకరణ చేశారు. అనంతరం పూజలు జరిపి భక్తులకు తీర్థ ప్రసాదాలు వినియోగించారు.ఉభయదారులుగా కల్లూరుకు చెందిన వ్యాపారవేత్త ఆర్ ఎన్ బాలాజి కుటుంబసభ్యులు వ్యవహరించారు.

వర్షంలో దెబ్బతిన్న పంటల పరిశీలన

భాకరాపేట, డిసెంబర్ 16 ప్రభాతవార్త :

గత వారంలో కురిసిన వర్షాలకు దెబ్బతిన్న వరి నార్లు, కూరగాయల పంటలను కాపాడుకునేందుకు చర్యలు చేపట్టాలని తిరుపతి జిల్లా వ్యవసాయ శాఖ వనరుల కేంద్రం ఏడీఏ భాస్కరయ్య అన్నారు. శుక్రవారం ఆయన చిన్నగొట్టిగల్లు మండలంలో పర్యటించారు. వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ వర్షంలోతెగుళ్లు వ్యాప్తి చెందకుండా వరి, కూరగాయల పంటలలో సాఫ్ అనే మందులు ఒక లీటర్ నీటికి రెండు గ్రాముల చొప్పునకలిపి పిచికారి చేయాలని చెప్పారు. మామిడిలో పూత దశలోతీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో ఉద్యానఅ ధికారులు శివకుమారి, వ్యవసాయ అధికారి ధనలక్ష్మి,సర్పంచి శంకర్‌రెడ్డి,వ్యవసాయ సహాయకురాలు దీపిక తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్రవాహనం చోరీ.. పోలీసులకు ఫిర్యాదు

పెద్ద పంజాణి, డిసెంబర్ 16 ప్రభాతవార్త :

మండలంలోని ఎర్రదమ్మనపల్లికి చెందిన రమణ అనే వ్యక్తికి సంబంధించిన ద్విచక్రవాహనం చోరీకి గురికావడంతో అతను పోలీసులను ఆశ్రయించాడు. ఎపి39సిబి 2487నెంబరు గల స్ప్లెండర్ వాహనంను ఈనెల 15న రాత్రి ఇంటి ముందర నిలిపి ఉంచానని శుక్రవారం తెల్లవారి లేచి చూడగానే వాహనం కన్పించలేదన్నారు. దీంతో చుట్టుపక్కల గాలించినా ఫలితం లేకపోయేసరికి పోలీసులను ఆశ్రయించినట్లు తెలిపాడు.

తవణంపల్లె మండల వైద్యాధికారికి ఘనంగా వీడ్కోలు

తవణంపల్లె, డిసెంబర్ 16 ప్రభాతవార్త:

మండల వైద్యాధికారిగా పనిచేస్తూ ఉన్నత చదువుల కోసం వెళుతున్న టిజె.రమ్యకు మండల వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది శుక్రవారం ఘనంగా వీడ్కోలు పలికారు. మండలంలోని అరగొండ అపోలో సంపూర్ణ ఆరోగ్యపథకం కార్యాలయం సమావేశ మందిరంలో ప్రస్తుత మండల వైద్యాధికారి డాక్టర్ దాత్రేయ చౌదరి అధ్యక్షతన

జరిగిన వీడ్కోలు కార్యక్రమంలో డాక్టర్ రమ్యను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈకార్యక్రమంలో వైద్యులు డాక్టర్ టి.ప్రియాంక, డాక్టర్ గాయత్రి, సీహెచ్ఓ వెంకట రమణ, పీహెచ్ఎన్ భారతి, సూపర్‌వైజర్లు రాజశేఖర్, శ్రీహరి, అమరావతి, జయమ్మ, సుబ్రమణ్యంరెడ్డి, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశా వర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

అవార్డుల కొరకు దరఖాస్తులు ఆహ్వానం

చిత్తూరురూరల్, డిసెంబరు 16 ప్రభాతవార్త:

నెహ్రూ యువకేంద్ర ఆధ్వర్యంలో 2021-22 సంవత్సరానికి జిల్లా స్థాయిలో ఉత్తమ సేవలు అందించిన యువజన, మహిళా సంఘాల నుండి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు నెహ్రూ యువకేంద్ర జిల్లా యువజన అధికారి బి.ప్రదీప్‌కుమార్ తెలిపారు. దీని కోసం యువజన సంఘాలు రిజిస్టర్ కాబడి మూడు సంవత్సరాలు పూర్తి చేసి వుండాలనీ, సంఘ మూడు సంవత్సరాల ఆడిట్ వార్షిక నివేదికలతోపాటు 1 ఏప్రిల్ 2021 నుంచి 31 మార్చి 202వరకు సంఘం ద్వారా నిర్వహించిన యువజన అభివృద్ధి కార్యక్రమాల నివేదికలు, ఫోటోలు, పత్రిక ప్రచురణ జత చేసి ఈనెల 26వ తేదిలోపు చిత్తూరు పట్టణం గిరింపేట పగడమానువీధిలోని నెహ్రూ యువ కేంద్రం, డోర్‌నెం. 3-314కు పంపాలనిసూచించారు.ఉత్తమసంఘంగాఎంపికైన యువజన సంఘానికి రూ.25వేలు, ప్రశంసాపత్రాన్ని ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇతర వివరాలకు 08572- 241317ను సంప్రదించాలని కోరారు.

ఘంటసాల శత జయంతి ఉత్సవాలు

చిత్తూరురూరల్, డిసెంబరు 16 ప్రభాతవార్త:

పట్టణంలోని అలంకార్ హోటల్ పక్కన వున్న ఓ ప్రైవేట్ కళాశాల నందు ఈనెల 18వ తేది ఆదివారం ఘంటసాల శత జయంతి ఉత్సవాల్లో భాగంగా సంగీత, నృత్య పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఘంటసాల సంఘ అధ్యక్షుడు రవినాయుడు, నాట్య గురు కోడికిషోర్ తెలిపారు. 12 పంవత్సరాల లోబడిన వారు జూనియర్లుగా, పైబడిన వారిని సీనియర్లుగా పరిగణిస్తామని పేర్కొన్నారు. ప్రతి కేటగిరిలోప్రథమ,ద్వితీయ,తృతీయ ప్రత్యేక బహుమతుల ప్రదానం వుంటుందన్నారు. ఇతర వివరాలకు రవినాయుడు (9441976570), కోడి కిషోర్ (9963849770) లను సంప్రదించాలని కోరారు.

శాప్ జిల్లా స్థాయి యోగా పోటీలు

చిత్తూరురూరల్, డిసెంబరు 16 ప్రభాతవార్త:

జిల్లా స్థాయిలో తిరుపతి నందు గల శ్రీనివాస కాంప్లెక్స్, ఎస్వీ యూనివర్శిటీ కళాశాల నందు శాప్ ఆధ్వర్యంలో ఈ నెల 18వ తేది ఆదివవారం ఉదయం 8గంటలకు వివిధ కేటగిరి వారిగా (వయస్సు 8-21 సంవత్సరాలు) బాల, బాలికలకు యోగాసనా పోటీలు నిర్వహిస్తున్నట్లు సాప్ యోగా కోచ్ ముని మంజుల ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు ముందుగా జగనన్న స్పోర్ట్స్ క్లబ్ యాప్ నందు రిజిస్టర్ చేసుకొని తర్వాత రిజిస్టరయిన నెంబర్ ద్వారా శాప్ లీగ్ యాప్‌లో రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. రిజిస్టర్ చేసుకొన్న అభ్యర్థులకు మాత్రమే ప్రవేశం వుంటుందని పేర్కొన్నారు. ఇతర వివరాలకు సెల్ 9985394350ను సంప్రదించాలని కోరారు.

మానటరింగ్ సమావేశం మండల కేంద్రంలోనే నిర్వహించాలి

చౌడేపల్లి, డిసెంబర్ 16 ప్రభాతవార్త :

ఎస్సీ, ఎస్టీ మానటరింగ్ సమావేశాలను మండల కేంద్రాల్లోనే నిర్వహించాలని మాలమహానాడు జిల్లా ఉపాధ్యక్షుడు శివకుమార్ (బుజ్జికొండ)అన్నారు. గతంలో సమావేశాలు మండల కేంద్రంలోనే పెట్టేవారనీ, ప్రస్తుతం కొంతమంది దళిత నాయకులు గ్రామాల్లోకి వెళ్ళే సాంప్రదాయాన్ని మొదలు పెట్టారన్నారు. ఒక గ్రామంలోనే సమావేశం ఏర్పాటు చేస్తే మండల వ్యాప్తంగా వున్న ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం జరగుతోందన్నారు. ఇకపై మండల కేంద్రాల్లోనే మానటరింగ్ సమావేశాలు జరపాలన్నారు. ఎలకపల్లి రాజేంద్ర, కూరపర్తి ఈశ్వర్, ముకుంద, మణి, మహేంద్ర, వేణుగోపాల్ తదితరులు హాజరయ్యారు.

అంగన్‌వాడీ కార్యకర్తకు పదోన్నతి

రొంపిచెర్ల,డిసెంబర్ 16 ప్రభాతవార్త :

రొంపిచెర్ల క్రాస్‌లో అంగన్‌వాడీ కార్యకర్తగా పని చేస్తున్న గుర్రం సుహాసినికి ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌గా పదోన్నతి లబించింది. గత 15 సంవత్సరాలుగా ఆమె అంగన్‌వాడీ కార్యకర్తగా పని చేస్తున్నారు. రెండు నెలల కిందట ప్రభుత్వం నిర్వహించిన అంగన్‌వాడీ సూపర్‌వైజర్ గ్రేడ్2 పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించారు. దీనితో కర్నూలు ఆర్జేడీ కార్యాలయంలో ఆమెకు సూపర్‌వైజర్‌గా నియామక పత్రాలు అందించారు. అనంతరం చంద్రగిరి ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిదిలో శుక్రవారం పదవీబాద్యతలు స్వీకరించారు.

18న జిల్లా శాప్‌యోగాసన లీగ్ పోటీలు

కుప్పంరూరల్, డిసెంబర్ 16 ప్రభాతవార్త :

చిత్తూరు జిల్లా శాప్ యోగాసన లీగ్ పోటీలను ఈనెల 18న కుప్పం ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించడం జరుగుతుందని విశ్వశాంతి యోగాశ్రమం యోగా మాస్టర్ గణేష్ తెలిపారు. 8-12,12-14,14-17,17-21 వయసు గల బాల బాలికలకు ఈ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. వివరాలకు 9989093290నెంబరును సంప్రదించాలని కోరారు.

గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

మా అందరిదీ ఒకే మాట.. ఒకేబాట

- వైస్ ఎంపీపీ దువ్వూరు గోపాల్‌రెడ్డి

దొరవారిసత్రం, డిసెంబర్ 16 ప్రభాతవార్త :

మా అందరిదీ ఒకే మాట.. ఒకే బాట అని వైసీపీ సీనియర్ నేత, దొరవారిసత్రం మండల పరిషత్ ఉపాధ్యక్షుడు దువ్వూరు గోపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఎంపీపీ గదిలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ వైసీపీ నాయకులందరూ ఎప్పుడూ ఒకేమాటపై ఉన్నామని తెలిపారు. కొందరు విడగొట్టడానికి అనేక విధాలుగా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని తెలిపారు. అలాంటి వారు తప్పుడు ప్రచారాలు మానుకోకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని గోపాల్‌రెడ్డి హెచ్చరించారు. తన సోదరుడైన సూళ్లూరుపేట శ్రీచెంగాళమ్మ ట్రస్టుబోర్డు చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డిపై ఎల్లో మీడియా తప్పుడు ప్రచారం చేస్తోందని, వారికి త్వరలోనే గుణపాఠం చెప్తామన్నారు. రాష్ట్రంలోనే రెండవ అత్యంత ప్రజాదరణతో గెలుపొందిన ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య కోసం అహర్నిశలు కష్టపడి రాబోయే ఎన్నికల్లో కూడా అదేస్థాయి మెజార్టీ సాధిస్తామన్నారు. నియోజకవర్గంలో వైసీపీ నేతలు ఉమ్మడిగా ఉండటం, ప్రజల ఆదరణ చూసి టీడీపీ నాయకులు, ఎల్లో మీడియా భయపడి నాయకుల మధ్య చిచ్చుపెట్టి విభేదాలు ఉన్నట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారని తెలిపారు. ఇకనైనా ఇటువంటివి మానుకోవాలని తెలుగుదేశం నాయకులకు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు వేణుంబాక మునుస్వామినాయుడు, భాస్కర్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, సర్పంచులు గోపిరెడ్డి తదితరులు ఉన్నారు.

విధులు సక్రమంగా నిర్వహించని సిబ్బందిపై చర్యలు

వెంకటగిరి, డిసెంబర్ 16, ప్రభాతవార్త:

విధులు సక్రమంగా నిర్వర్తించని సచివాలయ సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో కోటేశ్వరరావు తెలిపారు. శుక్రవారం వల్లివేడు సచివాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. విధులకు డుమ్మా కొట్టినట్లు తెలిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సచివాలయంలో రికార్డులు పరిశీలించారు. ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

పొన్నవోలు గ్రామస్థుల సహకారం మరువలేనిది

కోట, డిసెంబర్ 16 ప్రభాతవార్త :

కోట మండలం నెల్లూరుపల్లి కొత్తపాలెం పెన్నక్క చెరువుకు వర దనీరు ఉధృతంగా చేరడంతో చిల్లకూరు మండలం పొన్నవోలు వద్ద రామిరెడ్డి గుంట వద్ద జేసీబీతో తెగ్గొట్టి అదనపు నీటి ప్రవాహాన్ని పొలాలపై పడకుండా అక్కడ నుంచి నేరుగా సముద్రంలోకి మళ్లించేటట్లు చర్యలు తీసుకున్నట్లు వైసీపీ యువ నాయకుడు నేదురుమల్లి హరిశ్చంద్రారెడ్డి చెప్పారు. ముందుచూపుతో హరిశ్చంద్రారెడ్డి వ్యవహరించిన తీరుపై పొన్నవోలు గ్రామస్థులు, పెన్నక్క చెరువు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సముద్రంలోకి నీటిని మళ్లించకపోతే పొన్నవోలు గ్రామ రైతుల పంట పొలాలు ముంపునకు గురయ్యేవి. ఈ క్రమంలో రైతు బాంధవుడైన నేదురుమల్లి హరిశ్చంద్రారెడ్డి కృషి ఫలితంగా పంట పొలాలపై నీటి ప్రవాహం పడకుండా అదనపు వరద నీటిని సముద్రంలోకి మళ్లించగలిగారు. ఈ సందర్భంగా పొన్నవోలు గ్రామ రైతులకు నేదురుమల్లి హరిశ్చంద్రారెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఆ కార్యక్రమంలో మాజీ జలసంఘం అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

త్వరలో ఆగంతకులను పట్టుకుని న్యాయం చేస్తాం

- బాధితులకు నాయుడుపేట డీఎస్పీ భరోసా

ఓజిలి, డిసెంబర్ 16 ప్రభాతవార్త :

ఓజిలి మండలం వాకాటివారికండ్రిగ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయురాలు పద్మ, అంగన్‌వాడీ టీచర్ సరస్వతిలను గురువారం నాయుడుపేట డీఎస్పీ రాజగోపాల్‌రెడ్డి పాఠశాలకు వెళ్లి విచారించారు. అనంతరం డీఎస్పీ మాట్లాడుతూ పాఠశాల ఉపాధ్యాయురాలు, అంగన్‌వాడీ టీచర్‌ల నుంచి గుర్తుతెలియని వ్యక్తులు బెదిరించి వారి మెడలో ఉన్న బంగారాన్ని దొంగలించుకుపోయిన వారిని త్వరలోనే పట్టుకుంటామన్నారు. ఆగంతకులు బైక్‌పై వచ్చారా, కారులో వచ్చారా అనే దానిపై సమగ్ర విచారణ జరిపి నివేదిక పంపాలని నాయుడుపేట సీఐ వైవీ సోమయ్యను డీఎస్పీ ఆదేశించారు. డీఎస్పీ వెంట నాయుడుపేట సీఐ వైవీ సోమయ్య, ఓజిలి ఎస్ఐ డి.ఆదిలక్ష్మి, పోలీసు సిబ్బంది మధుసూదన్, శ్రీనివాసులు, రమేష్, గురుకిరణ్, సిబ్బంది ఉన్నారు.

కూలీరేట్లు పెంచాలని ఐఎంఎఫ్ఎల్ హమాలీ కార్మికుల నిరసన

ఓజిలి, డిసెంబర్ 16 ప్రభాతవార్త :

రాష్ట్ర వ్యాప్తంఆ ఏపీఎస్‌బీసీఎల్ గోడౌన్లలో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు కూలీ రేట్లు పెంచాలని ఐఎంఎఫ్ఎల్ హమాలీ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో ఓజిలి ఐఎంఎఫ్ఎల్ గోడౌన్ లో శుక్రవారం నిరసన దీక్ష చేపట్టారు. ఈ నిరాహార దీక్షకు పూర్తి సంఘీభావం తెలియజేస్తూ సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి సి.సుధాకర్‌రెడ్డి, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి నాగేంద్రబాబు, గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 29 ఐఎంఎఫ్ఎల్ గోడౌన్స్‌లో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు కూలీ రేట్లు పెంచే విషయమై యాజమాన్యం నిర్లక్ష్య పూరిత వైఖరి సరికాదన్నారు. దీనిపై సంవత్సరం నాలుగు నెలలుగా పోరాడుతుంటే ఇప్పటికీ కూడా కూలీ రేట్లు పెంచకపోవడం దుర్మార్గమన్నారు. ఇటువంటి నిర్లక్ష్య వైఖరి మానుకునే వరకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తామన్నారు. ఐఎంఎఫ్ఎల్ గౌడోన్లలో పనిచేస్తున్న హమాలీలకు కనీసం ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించకపోవడం ప్రభుత్వం,యాజమాన్యాల దగాకోరుతనానికి నిదర్శనమని దుయ్య బట్టారు. కార్మికులకు పనిభద్రత లేకుండా వారి శ్రమను అనువైన మార్గంలో దోపిడీ చేసేందుకు ప్రభుత్వాలు, యాజమాన్యం కుమ్మక్కై కార్మికులపొట్టకొడుతున్నారనిఆవేదనవ్యక్తంచేశారు. ప్రభుత్వం వెంటనే ఐఎంఎఫ్ఎల్ గోడౌన్లలో పనిచేస్తున్న హమాలీలను నాల్గవ తరగతి ఉద్యోగులుగాగుర్తించాలనిడిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఐఎంఎఫ్ఎల్ హమాలీ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఓజిలి కార్యదర్శి దేవరపాటి శ్రీనివాసులు, గురవయ్య, రంగయ్య, వెంకటేశ్వర్లు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ కోత

వెంకటగిరి, డిసెంబర్ 16 ప్రభాతవార్త:

పాలకేంద్రం వద్దనున్న 33 కేవీ సబ్‌స్టేషన్‌లో శనివారం మరమ్మతుల కారణంగా వెంకటగిరి మున్సిపాలిటీ వెంకటగిరి రూరల్, డక్కిలి మండలం, బాలాయపల్లి మండలం ప్రాంతాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు డీఈఈ మునిరవిచంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు, రైతులు సహకరించాలని కోరారు.

చెక్కు బౌన్స్ కేసులో జైలు శిక్ష, జరిమానా

వెంకటగిరి, డిసెంబర్ 16 ప్రభాతవార్త:

చెల్లని చెక్కు ఇచ్చిన కేసులో సిహెచ్ రాజేశ్వరికి ప్రత్యేక కోర్టు జడ్జి జి.వి.గున్నయ్య జైలుశిక్ష, జరిమానా విధించారు. సి.హెచ్.గంగరాజ్‌కుమార్‌కు రాజేశ్వరి చెక్కును ఇచ్చారు. చెక్కు బౌన్స్ కావడంతో గంగరాజుకుమార్ కేసు పెట్టారు. ఈ కేసును న్యాయమూర్తి విచారించి ఆరు నెలల జైలు శిక్ష, నాలుగు లక్షల రూపాయల జరిమానా విధించారు. ఈ కేసులో రాజేశ్వరి న్యాయవాదిగా గుండు మనోజ్‌కుమార్ వ్యవహరించారు. కోర్టుకు ఆధారాలు సమర్పించడంతో న్యాయమూర్తి జైలు శిక్ష, జరిమానా విధించినట్లు న్యాయవాది తెలిపారు. ప్రత్యేక కోర్టు జడ్జి గున్న మొట్టమొదటి తీర్పును ఇచ్చారని న్యాయవాది తెలిపారు.

వేనాడులో మునిగిన పంట పరిశీలన

తడ, డిసెంబర్ 16 ప్రభాతవార్త :

తడ మండలం వేనాడుదీవిలో మాండోస్ తుపాను కారణంగా నీట మునిగిన వరిపంటను శుక్రవారం వ్యవసాయ శాఖ అధికారులు పరిశీలించారు. మండల వ్యవసాయాధికారి ఎ.జ్యోతిర్మయి, విఎఎ భారతి పంట పొలాలకు నేరుగా వెళ్లి దెబ్బతిన్న పంటను చూశారు. అక్కడి రైతులతో మాట్లాడారు. రబీ సీజన్‌లో ఒక్క వేనాడులోనే 800 ఎకరాలకు పైగా వరిపంట వేసుకున్నారని అధికారులు తెలిపారు. అయితే ఇందులో దెబ్బతిన్న పంట గురించి అంచనా వేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికీ నీటిలోనే నానుతున్న పంట పనికిరాకుండా పోయిందని, ఎక్కువగా పెట్టుబడులు పెట్టడం వల్ల నష్టపోయామని రైతులు వివరించారు. దీవిలో మరిన్ని రోజులు ఎన్యుమరేషన్ జరిపే అవకాశం ఉంది.

మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

- మాజీమంత్రి పరసా రత్నం

ఓజిలి, డిసెంబర్ 16 ప్రభాతవార్త :

ఓజిలి మండలం కొత్తపేట చెరువులో పడి మృతిచెందిన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని మాజీమంత్రి పరసా వెంకటరత్నం డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. కొత్తపేట గిరిజన కాలనీలో నివాసముంటున్న కోట్లపాటి సునీత, కుమార్తె వైష్ణవి, కుమారుడు వరుణ్‌తేజ్‌లు ఈ నెల 15వ తేదీన ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో వారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించి, అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు. వారి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆయన వెంటచింతల సతీష్‌చంద్ర, మాజీ తెలుగు మహిళా మండల అధ్యక్షురాలు చింతల సరోజనమ్మ, ముత్యాలయ్య, ఈశ్వరయ్య, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

పీసీటీకండ్రిగలో రీసర్వేపై గ్రామసభ

పెళ్లకూరు, డిసెంబర్ 16 ప్రభాతవార్త :

పెళ్లకూరు మండలం పున్నూరు పంచాయతీ పరిధి లోని పీసీటీకండ్రిగ గ్రామంలో భూముల రీసర్వేలో భాగంగా సిద్ధం చేసిన ప్యూరిఫికేషన్ ఆఫ్ ల్యాండ్ రికార్డులపై రైతులతో శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కటారి జయ

మధుసూదన్‌రెడ్డి ఆదేశాలతో మెగా రక్తదాన శిబిరాలు

రేణిగుంట, డిసెంబరు 16 ప్రభాతవార్త:

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వారోత్సవాల్లో భాగంగా ఎమ్మెల్యే బియ్యపు మధుసూద న్‌రెడ్డి ఆదేశాల మేరకు రేణిగుంట మండల వైకాపా ఇన్‌చార్జి పవిత్రరెడ్డి పర్యవేక్షణలో శుక్రవారం పలు వైద్యశాలల్లో రక్తదాన శిబిరాలు జరిగాయి. వందలాది మంది వైకాపా కార్యకర్తలు, నాయకులు, అభిమా నులు, యువకులు రక్తదానం చేశారు. రక్తదాతలందరికి పవిత్రరెడ్డి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జననేత జగన్మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వారోత్సవాలుఎమ్మెల్యేమధు సూదన్‌రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నామన్నారు. నాన్నపై అభిమానంతో వందల సంఖ్యలో అభిమా నులు వచ్చి రక్తదానం చేయడం ఆనందంగా ఉందన్నారు. అభిమానం ఇలాగే ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంపీపీ హరిప్రసాద్‌రెడ్డి, జడ్పీటీసీ సంధ్యారాణి, వైస్ ఎంపీపీ సుజాత, పట్టణ వైకాపా అధ్యక్షుడు ప్రభాకర్, తారకరామనగర్, వైకాపా ఇన్‌చార్జి మన్యం శ్రీనివాసరెడ్డి(ఎంఎస్ఆర్), సర్పంచ్‌లు నగేష్, మునిశేఖర్‌రెడ్డి, గంగారి రమేష్, వైకాపా నేతలు జువ్వల దయాకర్‌రెడ్డి, యోగేశ్వర్‌రెడ్డి, కో-ఆప్షన్ మెంబరు సుభాన్‌రాజా, మండల మైనారిటీ వైకాపా అధ్యక్షుడు అబ్దుల్‌ఖాదిర్,మైనారిటీఉపాధ్యక్షుడుషబ్బీర్‌అహ్మద్,పలువురు ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

అన్నమయ్య ఇంటిని,మండపం పునర్నించాలి

- అన్నమయ్యకళాక్షేత్రం భారీ ర్యాలీ

తిరుమల,డిసెంబర్ 16 ప్రభాతవార్తప్రతినిధి:

శ్రీవారి ప్రియభక్తుడు, పదకవితాపితామహుడు తాళ్ళపాక అన్నమయ్య నివసించినఇంటిని,కొండపైమండపాన్నిటిటిడిపునర్నించాలని అన్నమయ్య కళాక్షేత్రం పీఠాధిపతి విజయశంకరస్వామి డిమాండ్ చేశారు. అన్నమ య్యగృహసాధన సమితి ఆధ్వర్యంలో అన్నమయ్య కళాక్షేత్రం, జైభారత్, చినుకు కల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో భక్తులు శుక్రవారం మధ్యాహ్నం తిరుపతి కపిలతీర్థం కూడలి నుంచి అన్నమయ్య కీర్తనలను పాడుకుంటూ టిటిడి పరిపాలన భవనం వద్దకు భారీ ర్యాలీ చేపట్టారు.

తహశీల్దార్‌చే సచివాలయం ఆకస్మిక తనిఖీ

పెద్దపంజాణి, డిసెంబర్ 16 ప్రభాతవార్త :

మండల కేంద్రమైన పెద్ద పంజాణిలోని గ్రామ సచివాలయాన్ని శుక్రవారం తహశీల్దార్ హనుమంతు నాయక్ ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా రికార్డులు తనిఖీ చేశారు. రైతులకు మ్యూటేషన్, పాసు పుస్తకాల దరఖాస్తులను త్వరగా పూర్తి చేసి రైతులకు సకాలంలో అందేలా చూడాలని విఆర్వో సుబ్రమణ్యంను ఆదేశించారు.

వైఎస్సార్ భీమా సాయం అందజేత

కుప్పంరూరల్, డిసెంబర్ 16 ప్రభాతవార్త :

మున్సిపల్ పరిధి లక్ష్మీపురం 25వ వార్డు పరిధిలో ఇటీవల భర్త మృతి చెందిన నేపథ్యంలో అతని భార్యకు వైఎస్సార్ భీమా పథకంలో తక్షణ సాయంగా కౌన్సిలర్ మణి శుక్రవారం పదివేల రూపాయల ఆర్థికసాయాన్ని అందించారు. కార్యక్ర మంలో సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్ పాల్గొన్నారు.

కారు ఢీకొని విద్యార్థి పరిస్థితి విషమం

శాంతిపురం, డిసెంబర్ 16 ప్రభాతవార్త :

మండలంలోని కుప్పం - పలమనేరు జాతీయ రహదారిలో తులసినాయనపల్లి సమీపంలో గల మోడల్ స్కూల్‌కు చెందిన విద్యార్థిని లావణ్య (12) ఆరవ తరగతి చదువుతోంది. శుక్రవారం సాయంత్రం పాఠశాల వదిలిన అనంతరం రోడ్డు దాటుతుండగా కుప్పం నుంచి వి.కోట వైపు వెళ్తున్న కారు ఢీకొనడంతో ఆ బాలిక పరిస్థితి విషమంగా మారింది. బాలిక మండలంలోని ఏడవమైలుకు చెందిన విద్యార్థిని అని ఉపాధ్యాయులు తెలిపారు. రాళ్లబూదుగూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

900 కర్ణాటక మద్యం ప్యాకెట్లు సీజ్

శాంతిపురం, డిసెంబర్ 16 ప్రభాతవార్త :

మండలంలోని గెసికపల్లి వద్ద ఇద్దరు వ్యక్తులనుంచి 900 కర్ణాటక మద్యం టెట్రా ప్యాకెట్లను సీజ్ చేసినట్లు రాళ్లబూదుగూరు ఎస్సై మునస్వామి తెలిపారు. వీటి విలువ 30వేలు ఉంటుందన్నారు. కుప్పం మున్సిపాలిటీ పలార్లపల్లికి చెందిన మల్లికార్జున, నారాయణమూర్తినుంచి ఈ మద్యం స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామన్నారు.

పిహెచ్‌సిని తనిఖీ చేసిన డిఎంహెచ్‌ఓ డాక్టర్ ప్రకాశం

చిత్తూరు, డిసెంబర్ 16 ప్రభాతవార్త:

చిత్తూరు నగర పరిధిలోని ప్రశాంత్‌నగర్ పిహెచ్‌సిని శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రకాశం అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పిహెచ్‌సిలో రికార్డులను పరిశీలించిన డిఎంహెచ్‌ఓ డాక్టర్ ప్రకాశం సిబ్బందికి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం డిఎంహెచ్‌ఓ ప్రశాంత్‌నగర్‌లో జరుగుతున్న ఫ్రైడే డ్రైడే కార్యక్రమంను పర్యవేక్షించి ఎఎన్‌ఎంలు, ఆశాలకు తగు సూచనలు, సలహాలు జారీ చేశారు. ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమంను పక్కాగా నిర్వహిస్తే దోమలు వ్యాప్తి చెందకుండా వుంటాయని ఫలితంగా ఆరోగ్య సమాజ ఆవిష్కరణకు సాధ్యమవు తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి డాక్టర్ శ్రీనివాసులు, సహాయ మలేరియా అధికారులు, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

మద్యపాన నిషేధం ఎక్కడ!

గుడిపాల డిసెంబర్ 16 ప్రభాతవార్త:

అధికారంలోకి వస్తే మద్యపాన నిషేధం చేస్తామని పేర్కొన్న సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో మద్యం ఏరులైపారి స్తున్నారని ఎమ్మెల్సీ బిఎన్.రాజసింహులు, మండల దేశం అధ్యక్షుడు సుబ్రమణ్యం నాయుడులు ధ్వజమెత్తారు. మండలం లోని కృష్ణజిమ్మాపురం గ్రామ పంచాయతీలో శుక్రవారం మండల దేశం అధ్యక్షుడు సుబ్రమణ్యంనాయుడు ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్సీ బిఎన్. రాజసింహులు మాట్లాడుతూ 25 ఎంపీ స్థానాలు ఇస్తే రాష్ట్రానికి ప్రత్యేక హోదా తీసుకువస్తామని చెప్పిన సిఎం వైఎస్ జగన్ ఇప్పుడు ప్రత్యేక హోదాపై మాట్లాడటం లేదన్నారు. అలాగే రాష్ట్రంలో నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశంకు చేరినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చంద్రమోహన్, ఉపాధ్యక్షుడు అనిల్‌కుమార్, నాయకులు భక్తప్రసాద్, మురారి, కన్నయ్య, దొరబాబు, గజేంద్ర, ధనసింగ్, బోడెప్పనాయుడు, బాబు, ముత్తయ్య, కిట్టు, మురారి, హైజాక్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపైకి పాలకేంద్రం వృధానీరు

పాలసముద్రం, డిసెంబర్ 16 ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పలు కార్యక్రమాలను పక్కాగా చేపడుతుంటే పాలసముద్రం మండలంలో మాత్రం అధికారులు పరిశుభ్రత కార్యక్రమాలను విస్మరించి ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తున్నారు. పాలసముద్రం బస్ స్టాప్ ఆవరణలోని గుండుబావికి సమీపంలో ఓ పాల కేంద్రం నిర్వహణ జరుగుతుంది. ఈ పాల కేంద్రం నిర్వాహకులు పాల కేంద్రంను పాలసేకరణ అనంతరం ప్రతిరోజు శుభ్రం చేస్తారు. పాల కేంద్రం శుభ్రం చేసే సమయంలో పాల కేంద్రంలో ఉత్పత్తి అయ్యే వ్యర్థ నీటిని రోడ్లపైకి వదలి వేస్తుండటంతో వ్యర్థనీటితో వచ్చే దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పరిసర ప్రాంత వాసులు సైతం ఇబ్బందులు ఎదుర్కొని పలుమార్లు నిర్వాహకులకు చెప్పినా ఫలితం లేకపోవడంతో ఇకపైనైనా అధికారులు స్పందించి పాల కేంద్రం నుండి వ్యర్థ నీరు విడుదల కాకుండా పక్కా చర్యలు చపట్టాలని కోరుతున్నారు.

అభివృద్ధి పనులకు స్టాండింగ్ కమిటీ ఆమోదం

చిత్తూరు, డిసెంబర్ 16 ప్రభాతవార్త:

చిత్తూరు నగర పరిధిలో పలు అభివృద్ధి పనులు చేపట్టడానికి శుక్రవారం మున్సిపల్ స్టాండింగ్ కమిటీ ఆమోద ముద్ర వేసింది. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో శుక్రవారం కమీషనర్ డాక్టర్ జె.అరుణ అధ్యక్షతన స్టాండింగ్ కమిటీ సభ్యులు, డిప్యుటీ మేయర్ ఆర్.చంద్రశేఖర్, సభ్యులు ఆర్.జి శ్రీకాంత్, బి.పూర్ణచంద్రరావు, సి.శోభ, ఎంజి సహదేవులు సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో బివి రెడ్డి కాలనీ, లక్ష్మీనగర్ కాలనీల్లో బిటి రోడ్డు, సిసి రోడ్ల నిర్మాణం చేపట్టడానికి ఆమోదించారు. అలాగే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల నుండి అందిన 7, 16వ డివిజన్లలో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టడానికి టెండర్లు పిలవడానికి కమిటీ ఆమోద ముద్ర వేసింది. అలాగే పలు డివిజన్లలో ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేయడానికి తయారు చేసిన అంచనాలను కమిటీ సభ్యులు ఆమోదించారు. అలాగే వీలిన పంచాయతీల్లో బోరు ఆపరేటర్లకు జీతాలు చెల్లించడం, వాహనాల షెడ్డుల్లో నిరుపయోగంగా వున్న వస్తువులను వేలం వేయడానికి కమిటీ ఆమోదం తెలిపింది. అసిస్టెంట్ కమీషనర్ గోవర్ధన్, ఎంఇ ధనలక్ష్మి, ఎసిపి రామకృష్ణుడు, డిఇలు రమణ, వెంకట ప్రసాద్,మేనేజర్‌ఉమామహేశ్వర్‌రెడ్డి, సిఎంఎం గోపి, శానిటరీ ఇన్స్పెక్టర్ చిన్నయ్య, ఎఇలు పాల్గొన్నారు.

ఐఓసిని తనిఖీ చేసిన కలెక్టర్ హరినారాయణన్

చిత్తూరు, డిసెంబర్ 16 ప్రభాతవార్త:

యాదమరి మండలం యాదమరికి సమీపంలోని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఫిల్లింగ్ కేంద్రంలో ఐఓసి అధికారులు బుధవారం నిర్వహించిన మాక్ డ్రిల్‌ను కలెక్టర్ హరినారాయణన్ తనిఖీ చేసి పరిశీలించారు. ఒకవేళ విపత్కర పరిస్థితుల్లో అగ్ని ప్రమాదాలు జరిగితే తీసుకోవాల్సిన చర్యలపై ఐఓసి అధికారులు మాక్ డ్రిల్ నిర్వహించి కలెక్టర్‌కు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు నగర డిఎస్పీ శ్రీనివాసమూర్తి, వెస్ట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరెడ్డి, తహసిల్దారు చిట్టిబాబు, ఎంపిడిఓ శివరాం, ఐఓసి అధికారి రోహిత్, ఎస్ఐ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

కేవీబీపురంలో 18న మెగా మెడికల్ క్యాంప్

కేవీబీ పురం, డిసెంబర్ 16 ప్రభాతవార్త:

తిరుపతి పట్టణం కార్పొరేట్ రమాదేవి ప్రముఖ ఆస్పత్రి వారిచే ఆదివారం కేవీబీ పురంలో మెగా మెడికల్ క్యాంప్ జరుగుతుందని ఆస్పత్రి మేనేజర్ రఘునాథ్ తెలిపారు. సర్పంచ్, ఎంపీటీసీ, ఏపీ మోడల్‌స్కూల్‌ప్రిన్సిపాల్‌కు,ఉపాధ్యాయులకుమండలఎవరైనావ్యాధులుబారినఉంటేవారికి తెలియజే యాలని ఆయన కోరారు. ఉపాధ్యాయులతో కలసి కరపత్రాపలు పంపిణీ చేశారు. ఈ మెడికల్ క్యాంప్ విజయవంతంచేయాలనివివిధశాఖలఅధికారులనుఎంపీడీవోనుఎంపీపీని,ఎంపీటీసీ, ఆధికారుల్లను కోరారు.

సహకార బంధు డిపాజిట్ పథకాన్ని పొందండి : డీసీసీబీ మేనేజర్

నగరి, డిసెంబర్ 16 ప్రభాతవార్త:

చిత్తూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ప్రవేశపెట్టిన సహకార బంధు పథకాన్ని ఆదరించి అధిక వడ్డీని పొందాలని నగరి డీసీసీబీ బ్యాంకు మేనేజర్ సందీప్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నేటి నుంచి ఈ నెల 31వ తేదీ వరకు కొత్తగా సహకార బంధు డిపాజిట్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ పథకం ద్వారా డిపాజిట్లు పొందిన వారికి 555 రోజులకు 7.25 శాతం వడ్డీ, సీనియర్ సిటిజన్స్‌కు 8 శాతం వడ్డీ ఇవ్వడం జరుగుతుందన్నారు. సహకార బంధు పథకంలో నగదు డిపాజిట్ చేసిన వారికి 7.70 శాతం వడ్డీ, సీనియర్ సిటిజన్స్‌కు 8.54 శాతం వడ్డీ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ డిపాజిట్ స్వీకరణ డిసెంబరు 31న ముగిస్తుందని, ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్నిసద్వినియోగంచేసుకోవాలన్నారు.కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఆనంద్, సిబ్బంది పాల్గొన్నారు.

లా కోర్సుపై అవగాహన సదస్సు

నగరి, డిసెంబర్ 16 ప్రభాతవార్త:

నగరి డిగ్రీ కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులకు లా కోర్సుపై అవగాహన సదస్సు నిర్వహించారు. న్యాయ విద్య విద్యార్థులకు ఆత్మవిశ్వాసం కలిగించడంతో పాటు సమాజానికి సేవచేసే అవకాశాన్ని కల్పిస్తుందని డా. ఎస్.మాధురి పేర్కొన్నారు. భవిష్యత్‌లో న్యాయవిద్య చదివిన వారికి ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఆమె తెలిపారు. డిగ్రీ కళాశాలలో కెరియర్ గైడెన్స్ సెల్, కౌన్సిలింగ్ క్లబ్, జవహర్ నాలెడ్జ్ సెంటర్ వారి ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. వేణుగోపాల్ అధ్యక్షతన లా కోర్సు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో డా. పంకజ, నాగార్జున, డా. అరుణకుమారి, ఇందిరాప్రియదర్శిని, లాల్‌బాషా, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాలకు కంప్యూటర్,క్రీడా సామాగ్రి వితరణ

తిరుపతి ప్రెస్‌క్లబ్,డిసెంబర్ 16 ప్రభాతవార్త:

స్థానిక మంగళం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(మంగళం ట్రెండ్స్)కు తిరుచానూరు ఎడిపై స్కూల్ మరియు కాలేజ్ తరపున డైరెక్టర్ ప్రణీత్ 60 వేల రూ॥లు విలువ చేసే కంప్యూటర్,క్రీడా సామాగ్రి,ప్రయోగశాల పరికరాలను అందచేశారు.ఈ సందర్భంగా ఎడిపై పాఠశాల ప్రిన్సిపాల్ గిరీష్ మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో విజయం సాధించి చక్కగా స్థిరపడాలని,అలాగే తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధికి సహకరించాలని విద్యార్థులను కోరారు.ఆ విధంగా తమ ఉపాధ్యాయుల మరియు పాఠశాల రుణం తీర్చుకోవాలన్నారు.అకడమిక్ హెడ్ జాహ్నవి మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నతనం నుండి ఇవ్వడంలో ఉన్న ఆనందాన్ని తెలియచేయడం కోసం విద్యార్థులచే కమ్యూనిటీ సర్వీస్ క్లబ్‌ను 5 ఏళ్ల క్రితం ఏర్పాటు చేశామన్నారు.ఈ క్లబ్ ద్వారా ప్రతి ఏడాది అవసరమైన ప్రభుత్వపాఠశాలలకువసతులుఏర్పాటుచేస్తున్నామన్నారు.అనంతరంమంగళంట్రెండ్స్ ప్రధానోపాధ్యా యుడు కేశవులునాయుడు మాట్లాడుతూ ప్రైవేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేయడం హర్షనీయమన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినులు వసుంధర, శైలజ, స్కౌట్ ఉపాధ్యా యులు వెంకటేశు, మునిరత్నం,ఇతర ఉపాధ్యాయులు,మరియు ఎడిపై పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ముసాయిదా జాబితా తయారు కావాలి : కమిషనర్ అనుపమ

తిరుపతి కార్పొరేషన్, డిసెంబర్ 16 ప్రభాతవార్త :

తప్పులు లేని ప్రత్యేక ఓటర్ల సవరణ ముసాయిదా జాబితా తయారు కావాలని తిరుపతి నగర పాలక సంస్థ కమిషనర్ అనుపమ అంజలి అన్నారు. స్థానిక ఎస్వీ యూనివర్సిటీ ఆడిటోరియంలో శుక్రవారం ఉదయం ఈఆర్ఓ, మున్సిపల్ కమిషనర్ వారు డిప్యూటీ కమీషనర్, తహశీల్దార్ అర్బన్‌లతో కలిసి ఉదయం 10 గంటలకు నిర్వహించిన ఎస్ఎస్ఆర్ - 2023 పై బిఎల్ఓలతో సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేసారు. ఇందులో బిఎల్ఓలు క్షేత్ర స్థాయిలో నివేదికలు తప్పులు లేని ఓటరు జాబితా ఉండాలని, ఈపి నిష్పత్తి, ఫారం 6,7,8 క్లెమ్స పరిష్కారం 20వ తేదీలోపు పూర్తి చేయాలని, ఒకే విధమైన ఫోటోలు గల ఎంట్రీలు తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గంలో 20440ను మూడు రోజులలోపు పరిష్కరించాలని, ఆధార్ అనుసంధానం, ఫారం 6బిలో పురోగతి 60 శాతం పైగా సాధించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో తిరుపతి నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, తిరుపతి అర్బన్ తహశీల్దార్ వెంకటరమణ, బిఎల్ఓలు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

గుర్తింపు పొందిన బ్యాంకుల్లోనే ఖాతాలు తెరవండి.

రామచంద్రాపురం, డిసెంబర్ 16 ప్రభాతవార్త:

భారత ప్రభుత్వ గుర్తింపు పొందిన బ్యాంకుల్లోనే రైతులు, మహిళలు తమ ఖాతాలు (అకౌంట్) తెరవాలని కుప్పం బాదూరు సప్తగిరి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ రేణుక కోరారు. శుక్రవారం చిట్టత్తూరులో ఆర్థిక అక్షరాస్యతపైఅవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు తమ బ్యాంకులో తక్కువ వడ్డీకి రుణాలు అందించడం జరుగుతుందన్నారు. రుణగ్రహీతలు సకాలంలో అప్పులు చెల్లించి సహకరించాలన్నారు. మహిళా సంఘాల వ్యాపార అభివృద్ధికి నిబంధనలకులోబడి రుణాల మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాసులు, క్యాషియర్ వెంకట్రావు, సంఘమిత్ర మునీశ్వరీ, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులు భరించలేక రైతు ఆత్మహత!

చంద్రగిరి, డిసెంబర్ 16 ప్రభాతవార్త:

ఆర్థిక ఇబ్బందులు భరించలేని రైతు ఆత్మహత్యకు పాల్పడిన విచాకర దుర్ఘటన శుక్రవారం గంగుడుపల్లిలో చోటుచేసుకున్నది. గ్రామస్థుల కథనం మేరకు.. గామానికి చెందిన అంకిరెడ్డి (54) తన ఒక్కగానొక్క కుమార్తె వివాహం చేయడానికి కొంత అప్పు చేశారు. అదేవిధంగా వ్యవసాయం చేయడం కోసం, ట్రాక్టర్ కొనుగోలుకు మరింత అప్పు చేశారు. దీంతో కుటుంబంలో మానసిక ప్రశాంతత లోపించింది. దీంతో చేసిన అప్పులు తీర్చే స్థోమత లేక తీవ్ర మనోవేదనకు గురై చివరికి విరక్తితో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడి మరణించాడు. రైతు మరణించినట్లు సామాజిక మాధ్యమాలలో వచ్చిన సమాచారం ఆధారంగా పోలీసులు విచారణ చేపట్టారు.

తిరుచానూరు ఫ్లైఓవర్‌పై కారు దగ్ధం

తిరుచానూరు,డిసెంబర్ 16 ప్రభాతవార్త:

తిరుచానూరు సింధు జంక్షన్ వద్ద నున్న ఫ్లైఓవర్‌పై ప్రమాదవశాత్తూ కారు దగ్ధమైన సంఘటన శుక్రవారం మద్యాహ్నం చోటు చేసుకుంది.తిరుపతి లక్ష్మీపురంకు చెందిన రైల్వే కాంట్రాక్టర్ శివప్రసాద్ సొంత పనులపై రేణిగుంట నుండి ఏపి 39 జెహెచ్ 6703 నెంబర్ గల కారులో ఇంటికి తిరిగి వస్తుండగా స్థానిక సింధు ఫ్లైఓవర్ వద్దకు రాగానే ఉన్నట్లుండి కారులో పొగలు రావడంతో వెంటనే అప్రమత్తమైన అతను కారులో నుండి దూకేశాడు.దీంతో కారు పూర్తిగా దగ్ధమైంది.అయితే ఈ ఘటనలో ఎలాంటి ప్రాణహాని జరగలేదు.సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు.ఈ ఘటనతో ఫ్లైఓవర్‌పై కొంత సమయం పాటు ట్రాఫిక్ అంతరాయం కలిగింది.అనంతరం ట్రాఫిక్ క్లియర్ చేశారు.

గతుకులరోడ్లు...వాహన చోదకులకు సంకటం

శ్రీకాళహస్తి,డిసెంబర్ 16 ప్రభాతవార్త :



శ్రీకాళహస్తి మున్సిపల్‌పరిధిలో ఆర్‌అండ్‌బి రోడ్లు పరిస్థితి అంతంత మాత్రంగానే ఉంది.ఏళ్ల తరబడి ఈ శాఖ గతుకులకు కనీసం తట్టెడుమట్టి పోసే పరిస్థితి లేదు. ఇటీవల మాండోస్ తుఫాను పుణ్యమా? అని మంచినీటి సమస్య తీరింది. అయితే ప్రధాన ఆర్‌అండ్‌బి రోడ్ల పరిస్థితి దయనీయంగా మారింది. పాతవరదయ్యపాళెం రోడ్డు,జయరామారావువీధి, బజారువీధి, నెహ్రూవీధి, పానగల్,తేరువీధి ప్రాంతాలోని ఆర్‌అండ్‌బి రోడ్లు అధ్వాన్నంగా మారాయి.జాతర సందర్భంగా కూడా ఆర్‌అండ్‌బిశాఖ కనీసం గతుకులకు కనీసం తట్టెడు మట్టి పోయలేదంటే ఆ శాఖ పని తీరుకు అద్దం పడుతుంది. ఏడుగంమ్మలు పయనించు మార్గం అయిన బజారువీధి, తేరువీధి, నెహ్రూవీధుల్లో రోడ్డు మధ్యలో గతుకులకు జాతర కమిటి నిర్వాహాకులు మట్టి పోసి కార్యక్రమాలు జరిపారు. ఇక జయరామారావు వీదిలోని కూడలి మలుపు వద్ద రోడాం నిర్మించారు. దానికి సమీపంలోనే రోడ్డుకు అడ్డంగా ఓ కటింగ్ ఏర్పాటు చేసారు.ఇది గోతిలా మారింది. అలాగే బజారువీధిలోని బేరివారి సత్రం ఎదురుగా రోడ్డు, బేరివారి మండపం వద్ద రోడ్డు పరిస్థితి అధ్వాన్నంగా మారింది. కానీ ఆర్‌అండ్‌బి శాఖ పట్టించుకోదు. కనీసం తిరిగి చూడరు.ముఖ్యంగా జయరామారావువీధిలోని కటింగ్ గోతిలా మారింది. దీంతో ఇక్కడ ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతుంది. కానీ ఈ మార్గంగానే ఎంఎల్ఏ స్టిక్కర్లు కార్లు తిరుగుతుంటాయి. మరి వారి వాహనాలకు కూడా అంతరాయం కల్గుతున్నా పట్టించుకోవటం లేదనే విమర్శలు చోటు చేసుకున్నాయి. ఇక్కడ ఆటోలు, ద్విచక్రవాహనాలు గొతిలో పడినట్లు పడుతున్నాయి. అయినా పట్టించుకునే నాధుడు లేదు. ఈ మార్గంగుండానే మున్సిపల్ అధికారులు వాహనాలు పయనిస్తాయి. కానీ ఈ రోడ్డు మాకు సంబంధం లేదని తప్పించుకుంటున్నారు. ఇక ఆర్‌అండ్‌బికి సంబంధించిన ఏరియా ఆసుపత్రి రోడ్డు దయనీయంగా మారింది. అక్కడ ఆర్‌అండ్‌బి కార్యాలయం, అతిధి గృహాలున్నాయి. కానీ రోడ్డును బాగుచేసుకోవాలనే శ్రద్ధ లేకపోవటం గమనించదగ్గ విషయం.ఇప్పటి కైనా ఆర్ అండ్‌బిశాఖ నిద్రావస్థ నుంచి మేల్కొని కనీసం గతుకులకు అతుకులు అయినా వేయాలన్ని కోరుతున్నారు.

మన జీవన విధానంలో మార్పు రావాలి : హాఫీజే

శ్రీకాళహస్తి,డిసెంబర్ 16 ప్రభాతవార్త :

ముస్లిం సమాజంలో మన జీవన విధానాన్ని మార్పురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని హాఫీజే ఖుర్ ఆన్ మౌలాన రేహాన్ పిలుపు నిచ్చారు.శుక్రవారం జామియా మస్‌జిద్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనల సందర్భంగా రేహాన్ ఆలోచనాత్మక ప్రసంగం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం స్వర్గ ధామం ఆచారాలను గాలికి వదలి నరక మార్గాలను అనుసరిస్తున్నామని ఈ విధానంలో మార్పు రావాలని పిలుపు నిచ్చారు. నాడు ప్రవక్త ఆచరించిన విధానాలకు స్వస్తి చెప్పి తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ సంప్రదాయాలకు తిలోదకాలిస్తున్నామని వివరించారు. ఇంటిలోకి వెళ్ళినపుడు సలాం,ఇంటి నుంచి బయటకు వెళ్ళునపుడు సలాం చేసే విధానం ఆచరించాలన్నారు. ధార్మికతకు తిలోదకాలిస్తూ వ్యవహరించటంతో కష్టాలు కన్నీళ్ళు మిగుల్చు కుంటున్నామన్నారు. మసీదు దారివదలి వక్రమార్గంలో నడుస్తున్నామని ఈ గమనంలో మార్పు రావాలని సూచించారు.తల్లిదండ్రులను గాలికి వదలి ఎన్ని ప్రార్థనలు చేసినంత మాత్రాన ఫలితాలెలా ఉంటాయని ప్రశ్నించారు.మన జీవన శైలిని మార్పు చేసుకు కోవాలని ఆయన సూచించారు.

తిరుపతి డివిజన్

రామానుజపల్లిలో... ఎంపిపి మోహిత్‌రెడ్డికి ఘనస్వాగతం

తిరుపతిరూరల్, డిసెంబర్ 16 ప్రభాతవార్త:

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్నికి విచ్చేసిన ఎంపిపి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని రామానుజులపల్లి గ్రామ సర్పంచ్ దంపతులు పొట్టేలు లీలారాణి రవికుమార్‌లు ఘన స్వాగతం పలికారు. శుక్రవారం తిరుపతి రూరల్ మండలం రామానుజపల్లి, సి.గొల్లపల్లి గ్రామ పంచాయతీలో గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు గురించి ప్రజలను అడిగి తెలుసుకోవటానికి వచ్చిన ఎంపిపి మోహిత్‌రెడ్డిని కర్పూర హారతులతో స్వాగతం పలికి పెద్దఎత్తున బాణా సంచాలు పేల్చుతూ డప్పుల వాయిద్యాల మోతతో ప్రజల అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి - సంక్షేమమే లక్ష్యమని, ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమం చేరాలన్నారు. ఇంటింటికి వెళ్ళి సంక్షేమ పథకాలు,జగనన్నపాలనపైఆరా!తీసారుప్రతి మహిళ అందుతున్న సంక్షేమంపై సంతృప

తుఫాను బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ

తొట్టబేడు, డిసెంబర్ 16 ప్రభాతవార్త :

మాండోస్ తుఫాను బాధితులకు తీవ్రంగా నష్టపోయిన నిరుపేదలకు తొట్టంబేడు మండల నాయకుడు స్వర్గీయ మాజీ ట్రస్టుబోర్డు ఛైర్మన్ గురవయ్యనాయుడు కుమారుడు డాక్టర్ రాజేష్‌నాయుడు చేతులమీదుగా ఎస్టీకాలనీ వాసులకు బియ్యం, పప్పు, ఇతర నిత్యావసర సరుకులును తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి గాలిచలపతినాయుడు, మరియు తొట్టంబేడు మండల అధ్యక్షులు గాలిమురలీనాయుడు, పార్లమెంటు అధికార ప్రతినిధి చెన్నురాఘవులుయాదవ్‌ల ఆధ్వర్యంలో పంపిణీచేశారు. ఈసందర్భంగా డాక్టర్ రాజేష్‌నాయుడు మాట్లాడుతూ నిరుపేదలను ఆదుకునేందుకు ఎన్నడూ ముందుటామని, ఇంకా పలు ప్రాంతాల్లోని ఎస్సీ,ఎస్టీ కాలనీవాసులకు కావాల్సిన నిత్యావసర సరుకులను అందించి ఆదుకునేందుకు సిద్ధంగా ఉంటామన్నారు.పలువురు తెలుగుదేశంపార్టీనాయకులు, ఎస్టీ కాలనీవాసులు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

తొట్టంబేడు, డిసెంబర్ 16 ప్రభాతవార్త :

మండల సర్వసభ్య సమావేశం నేడు ఉదయం 10:30గంటలకు నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ తరుణాక్షిరెడ్డి తెలిపారు. సమావేశానికి శాసనసభ్యులు ఎంఎల్ఏ హాజరవుతున్నారని సర్పంచ్‌లు, ఎంపిటిసిలు అన్నిశాఖల అధికారులు హాజరుకావాలని ఆయన కోరారు. ప్రతి అధికారి సంబందితశాఖ నివేదికను తప్పనిసరిగా తీసుకురావాలని కోరారు.

పిడిఎస్‌యు నూతన కార్యవర్గం

శ్రీకాళహస్తి, డిసెంబర్ 16 ప్రభాతవార్త

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పిడిఎస్‌యు) డివిజన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. పిడిఎస్‌యు రాష్ట్ర కోశాధికారి జాకీర్ ఆధ్వర్యంలో కమిటీని ఎన్నుకు న్నారు. కార్యక్రమంలో జాకీర్ మాట్లాడుతూ పట్టణంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బిసి హాస్టల్స్ సమస్యలపై విద్యార్థుల సమస్యలపైన రాజీలేని పోరాటాలు చేయాలని తెలిపారు అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. డివిజన్ అధ్యక్షులుగా బాలజీ, కార్యదర్శి మీర్జా, సహాయ కార్యదర్శులుగా భానుప్రకాష్, భరత్, కమిటీ సభ్యులుగాచింటూ,కళ్యాణ్,రంజిత్‌కుమార్, మురళీ, రాజేష్, హేమంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తెదేపా నాయకుని పుట్టినరోజు వేడుకలు

శ్రీకాళహస్తి, డిసెంబర్ 16 ప్రభాతవార్త :

తెలుగుదేశంపార్టీ పార్లమెంటు కోశాధికారి, పార్టీ సీనియర్ నాయకులు కంఠా రమేష్ పుట్టినరోజు వేడుకల సందర్భంగా ఆయన నివాసంలో అభిమానులు, పార్టీ కార్యకర్తల నడుమ కేక్‌కట్‌చేసి పుట్టినరోజు వేడుకలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆయను శ్రీకాళహస్తీశ్వరస్వామి అమ్మవార్ల శేషవస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో వంకాయలసిద్దులయ్య, ఆర్ముగం, బాల పలువురు తెదేపా నాయకులు పాల్గొన్నారు

అత్యుత్తమ బోధన అందేలా చూడడమే లక్ష్యం

శ్రీకాళహస్తి, డిసెంబర్ 16 ప్రభాతవార్త :

ప్రతి విద్యార్థికి అత్యుత్తమ బోధన అందేలా చూడడమే ప్రభుత్వ లక్ష్యమని ఎస్‌సిఈఆర్టీ ప్రొఫెసర్ సతీష్‌కుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆర్పీబిఎస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న సాల్ట్ శిక్షణ కార్యక్రమాన్ని శనివారం ఆయన పరిశీలించారు. ఈసందర్భం గా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించేందుకు పలు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. శిక్షణ పూర్తి చేసుకున్న ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సిఆర్పీలు తరగతి గదిలో జరిగే బోధనను నిశితంగా పరిశీలించి యాప్‌లో అప్‌లోడ్ చేయాల్సిందిగా సూచించారు. కార్యక్రమంలో ఆర్పీలు నసీంఆలీ, పవన్, ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

జనవరి నుంచి ఇంజక్టబుల్ పోలియో వైరస్ వ్యాక్సిన్

తిరుపతినగరం, డిసెంబర్ 16 ప్రభాతవార్త :

తిరుపతి జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి కార్యాయలంలో పిహెచ్‌సి, యుపిహెచ్‌సిల వైద్యాధికారులకు ఇంజక్టబుల్ పోలియో వైరస్ వ్యాక్సిన్ 6,14 వారాలప్పుడు మాత్రమే కాకుండా మూడో మోతాదును జనవరి ఒకటి నుంచి 2023 నుంచి ఎంఆర్ తొలిడోసుతో పాటు ఇవ్వడం జరుగుతుందన్నారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ యం.శ్రీహరి తెలిపారు. ఇకపై ఇది సాధారణ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో భాగంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారిణి డాక్టర్ శాంతకుమారి, డిప్యుటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సుధారాణి, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ శ్రీనివాసరావు, డబ్యుహెచ్ఓ తరపున డాక్టర్ జమీన్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామదేవత శ్రీ సీతాలమ్మ వార్షికోత్సవం

పుత్తూరు రూరల్, డిసెంబరు 16 ప్రభాతవార్త:

పుత్తూరు మున్సిపల్ పరిధిలోని నెత్తం గ్రామంలో వెలసిన శ్రీ గ్రామదేవత శ్రీ సీతాలమ్మ 7వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉదయం అమ్మవారికి అభిషే కాలు, అలంకరణలు చేశారు. అలాగే అమ్మవారికి పొంగళ్లు నైవేద్యంగా సమర్పించారు. భక్తులు అమ్మ వారికి మంగళ హారతులు ఇచ్చి పూజలుచేశారు.అనంతరంప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

గల్లంతైన యువకుని ఆచూకీ లభ్యం!

రేణిగుంట, డిసెంబరు 16 ప్రభాతవార్త:

రేణిగుంట మండలం మల్లవరం సమీపంలోని రాళ్ళ కాలువ వాగులో గురువారం గల్లంతైన యువకుడు మనోహర్(27) మృతదేహం శుక్రవారం లభించింది. విశ్వసనీయ సమాచారం మేరకు... కొంత మంది యువకులు కోడిపందాలు ఆడటానికి గురువారం తిరుపతి నుంచి ఏర్పేడు మండలానికి వెళ్లారు. పోలీసులు వస్తున్నారని అనుమానంతో అక్కడి నుంచి పలాయినం చిత్తగించారు. వీరిలో నలుగురు యువకులు మల్లవరం సమీపంలోని రాళ్ళకాలువ వాగులోకి దిగి వెళ్లిపోదాం అనుకున్నారు. వీరిలో ముగ్గురు బయటకు రాగా ఓ యువకుడు కనిపించలేదు. యువకుడు నీటమునిగి మృతి చెందాడు. మృతి చెందిన యువకుడు తిరుపతికిచెందిన ఆటో డ్రైవర్ మనోహర్‌గా గుర్తించారు. రేణిగుంట అర్బన్ పోలీసులు తిరుపతి అగ్నిమాపక దళా రెస్క్యూటిం ద్వారా ఫైబర్ బోటు సాయంతో మృతదేహాన్ని వాగు నుంచి వెలికి తీయించారు.

టిటిడి బోర్డులో దాసరికి చోటు

తిరుమల,డిసెంబర్ 16 ప్రభాతవార్తప్రతినిధి:

టిటిడి బోర్డులో తాజాగా దాసరి కిరణ్‌కుమార్‌కు చోటు దక్కింది. ఇప్పటికే బూదాటి లక్ష్మీప్రసాద్ బోర్డులో సభ్యత్వంకోల్పోవడంతోఆస్థానంలో దాసరి కిరణ్‌కు రాష్ట్ర ప్రభుత్వం దేవాదాయశాఖ అవకాశం కల్పించింది.

గ్రామ సర్పంచులను దిష్టిబొమ్మల్లా మార్చిన ప్రభుత్వం

– మాజీ కేంద్ర మంత్రి చింతా

శ్రీకాళహస్తిరూరల్,డిసెంబర్ 16 ప్రభాతవార్త :

గ్రామ సర్పంచ్‌లను దిష్టిబొమ్మల్లా మార్చిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కిందని మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ చింతామోహన్ ధ్వజమెత్తారు. శుక్రవారం ఆయన శ్రీకాళహస్తి మండలంలోని పోలి,జగ్గరాజుపల్లి, వేలవేడు గ్రామాల్లోనూ, దళిత వాడల్లో 'భారత్‌జోడో యాత్ర' లక్ష్యాలకు సంబంధించి జనం చైతన్యం కార్యక్రమాల్లో పాల్గొన్నారు.పంచాయతీరాజ్ చట్టాన్ని రూపొందించి గ్రామ స్వరాజ్యాన్ని కాంగ్రెస్‌పార్టీ స్థాపిస్తే నేడు పరిపాలిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ నిధులనుకూడా వాడుకుంటూ గ్రామ పరిపాలనను నిర్వీర్యం చేస్తూ సర్పంచ్‌లకు కన్నీళ్ళు మిగిల్చు తున్నారని ధ్వజమెత్తారు. నేడు సర్పంచ్‌లు దిష్టిబొమ్మల్లా మారారన్నారు.పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పంచాయతీరాజ్ చట్టాన్ని తీసుకొచ్చి గ్రమాల అభివృద్ధియే దేశ అభివృద్ధికి మూలం అని మహాత్మాగాంధీ గ్రామ స్వరాజ్యఅలోచనల్ని అమలులోకి తెచ్చింది చాచా నెహ్రూయే అన్నారు.నేడు గ్రామీణ వ్యవస్థ అవస్థగా మారిందన్నారు.సర్పంచ్‌లు ఉత్సవ విగ్రహాల్లా మారారన్నారు.ఎందుకు సర్పంచ్‌లు అయ్యామా? అని బాధ పడుతున్నారు. ప్రభుత్వ ఆనాలోచిత విదానాలతో రాష్ట్రం ప్రజలు అప్పుల్లో కూరుకు పోయారన్నారు.అంతేకాక సర్పంచ్‌ల అధికారాలను రాష్ట్ర ప్రభుత్వం హరించుకుపోయిందన్నారు.ఆయతో పాటు గురవయ్య, చెంచురామయ్య, సర్పంచ్ బాలమ్మ, పొలి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

కర్నాటకలో... కొండలరాయుని కల్యాణోత్సవం

తిరుమల, డిసెంబర్ 16ప్రభాతవార్తప్రతినిధి:

కర్నాటక బెంగుళూరు నగరంలోని రామనగర జిల్లా స్టేడియంలో శుక్రవారం సాయంత్రం శ్రీనివాస కల్యాణోత్సవం వేడుకగా జరిగింది. నిర్వాహకులు మాజీ ముఖ్యమంత్రి కుమారస్వామి, ఆయన సతీమణి ,ఎమ్మెల్యే అనితకుమారస్వామి దంపతులు వేలాదిమంది భక్తులకు వెంకన్న కల్యాణం వీక్షించే భాగ్యం కల్పించారు. రామనగర జిల్లా స్టేడియం గోవింద నామస్మరణలతో, విద్యుత్‌దీపాల వెలుగుల్లో దేదీప్యంగా ప్రతిధ్వనించింది.టిటిడి జెఇఒ సదాభార్గవి పర్యవేక్షణలో ఆగమోక్తంగా జరిగింది.

19నుంచి జీ తెలుగులో... రాజేశ్వరీవిలాస్ కాఫీ క్లబ్

తిరుపతి,డిసెంబర్ 16ప్రభాతవార్త:

తెలుగులోగిళ్ళలో నాన్‌స్టాప్ ఎంటర్‌టైన్‌మెంట్‌కు జీ తెలుగు ఛానల్‌లో "రాజేశ్వరీ విలాస్ కాఫీ క్లబ్" సరికొత్త సీరియల్ ప్రేక్షకుల ముందుకు వస్తోందని ప్రతినిధి తెలిపాడు, రాజేశ్వరిఅనే అమ్మాయి చుట్టూ కథ తిరుగుతుందని, తన కుటుంబాన్ని అమితంగా ఇష్టపడే రాజేశ్వరి ఓ కెఫేని నడిపి, తనకు తోచినంత ప్రతి ఒక్కరికీ సాయం చేస్తూనే ఉంటుందనే కథ సారాంశం. రాజేశ్వరి పాత్రలో లిఖితమూర్తి అద్భుతంగా నటించిందని ప్రతినిధులు చెప్పారు. రాజేశ్వరీవిలాస్ కాఫీ క్లబ్ ప్రోమోలు సీరియల్‌పై హైప్‌ను పెంచేశాయని, హైప్‌కు తగ్గకుండా దర్శక నిర్మాతలు సీరియల్ రూపొందిం చారని తెలిపారు. 19వతేదీనుంచి సోమవారం నుంచి మధ్యాహ్నం 2గంటలకు ప్రసారమవుతుందని తెలిపారు.

రాష్ట్రంలో అభివృద్ధి శూన్యం : మాజీ ఎమ్మెల్సీ

శాంతిపురం, డిసెంబర్ 16 ప్రభాతవార్త :

సిఎం జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి శూన్యంగా మారిందని మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని శివరాం పురంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్య క్రమం చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం ఉద్యోగులకు వేతనాలు ఇవ్వలేని పరిస్థితి నెలకొందన్నారు. నెలలో పాతిక రోజులు గడచినా జీతాలు అందడం లేదన్నారు. రాష్ట్రం ఆర్థికలోటులో కూరుకుపోయిందన్నారు. నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటాయన్నారు. సామాన్య, మధ్య తరగతి ప్రజలు రాష్ట్రంలో బ్రతికే పరిస్థితి లేదన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగం తాండవిస్తోందన్నారు. అంతకుముందు ప్రతి ఇంటికి వెళ్లి సిఎం జగన్‌రెడ్డి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. అనంతరం ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. మండలంలో ఇదేం ఖర్మ కార్యక్రమానికి మంచి స్పందన లభిస్తోందన్నారు. గతంలో సిఎంగా చంద్రబాబు ఉన్నపుడు కుప్పం ఎలా అభివృద్ధి చెందిందో ప్రజలకు తెలుసన్నారు. నేడు కనీసం రోడ్లలో గుంతలు పూడ్చలేని స్థితి నెలకొందన్నారు. కార్యక్రమంలో నేతలు భాష్యం విశ్వనాథనాయుడు, నందిగం ఉదయ్‌కుమార్, ఉయ్యాల జయరాంరెడ్డి, నాగరాజు, పుష్ప నారాయణస్వామి, రమేష్, నాగరాజు, శేఖర్, భాస్కర్, రుద్రప్ప, ఆనంద్‌రెడ్డి, చంద్రకళ, అనసూయ, సుగుణమ్మ, శ్యామలమ్మ, పౌలారాణి, రూప తదితరులు పాల్గొన్నారు.

మద్యం తాగేందుకు డబ్బులివ్వలేదని..

–బావను కత్తితో పొడిచి హత్య చేసిన బావమరిది

నాయుడుపేటరూరల్, డిసెంబర్ 16 ప్రభాతవార్త :

మద్యం తాగేందుకు డబ్బులివ్వలేదని బావను బావమరిది కత్తితో పొడిచి హత్య చేసిన సంఘటన నాయుడుపేట మండలం అన్నమేడు గ్రామంలో చోటుచేసుకుంది. ఈ సంఘటన కలకలం రేపింది. స్థానికుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. అన్నమేడు గ్రామానికి చెందిన వీరాస్వామి అనే వ్యక్తి మద్యానికి బానిసగా మారిపోయాడు. ఈ నేపథ్యంలో ఇంట్లో ఉన్న అతని బావ వెంకటేశ్వర్లును మద్యం తాగేందుకు డబ్బులు కావాలని వీరాస్వామి అడిగాడు. అయితే వెంకటేశ్వర్లు డబ్బులు ఇచ్చేందుకు నిరాకరించడంతో ఇద్దరి మధ్య వాగ్వివాదం జరిగింది. కొంతసేపటి తర్వాత వెంకటేశ్వర్లు అక్కడి నుంచి వెళ్లిపోయి గ్రామంలోని టీ దుకాణం వద్దకు వెళ్లిపోయాడు. వెనుక నుంచి వెళ్లిన వీరాస్వామి కత్తితో బావ వెంకటేశ్వర్లును పొడిచాడు. రక్తపు మడుగులో పడిపోయిన వెంకటేశ్వర్లు నాయుడుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అప్పటికే అతను మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ సంఘటనపై కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భక్తిశ్రద్ధలతో చండీయాగం

సూళ్లూరుపేట, డిసెంబర్ 16 ప్రభాతవార్త :

సూళ్లూరుపేటలోని శ్రీచెంగాళమాతా పరమేశ్వరి దేవస్థానంలో మహాచండీ యాగాన్ని శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ముందుగా దేవస్థానం ప్రాంగణంలోని యాగ మండపంలో గోపూజ చేసిన అనంతరం వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య శాస్త్రోక్తంగా యాగాన్ని నిర్వహించారు. మధ్యాహ్నం పూర్ణాహుతితో చండీయాగం ముగిసింది. యాగానికి ఉభయకర్తలుగా ఇమ్మనేని చంద్రశేఖర్‌రావు దంపతులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి, కార్యనిర్వాహక అధికారి ఆళ్ల శ్రీనివాసరెడ్డి, కళత్తూరు రామ్మోహన్‌రెడ్డి, ట్రస్టుబోర్డు సభ్యులు ముప్పాళ్ల చంద్రశేఖర్‌రెడ్డి, ఎంఎం పద్మజ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి త్రోబాల్ క్రీడలకు శ్రీహరికోట విద్యార్థులు ఎంపిక

శ్రీహరికోట (తడ), డిసెంబర్ 16 ప్రభాతవార్త :

శ్రీహరికోట జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ అండర్-17 త్రోబాల్ క్రీడలకు ఎంపికయ్యారు. ఈ నెల 17వ తేదీ నుంచి 19వ తేదీ వరకు కడప జిల్లా కమలాపురంలో జరిగే క్రీడలకు శ్రీహరికోటలోని జిల్లా పరిషత్ స్కూలులో 10వ తరగతి చదువుతున్న ఎ.సాయికుమార్, పి.ధనుంజయ, కె.రక్షిత, సిహెచ్ సౌమ్యలు ఎంపికయ్యారు. వీరితో పాటు వ్యాయామ ఉపాధ్యాయుడు భాస్కర్‌ను ప్రధానోపాధ్యాయులు ఎం.వెంకటేశ్వర్లు, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

రాష్ట్రస్థాయి క్రీడలకు నాయుడుపేట విద్యార్థులు ఎంపిక

నాయుడుపేట, డిసెంబర్ 16 ప్రభాతవార్త :

నాయుడుపేటలోని నారాయణ విద్యాసంస్థల విద్యార్థి ఎస్.సంతోష్ రాష్ట్రస్థాయి అండర్-17 షటిల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికయ్యాడు. నెల్లూరులోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో శుక్రవారం జరిగిన అండర్-17 షటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో ప్రతిభ చాటాడు. రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు సంతోష్ ఎంపిక కావడం పట్ల నారాయణ విద్యాసంస్థల ఏజీఎం గురవయ్య, క్లస్టర్ ప్రిన్సిపాల్ రియాజ్, ప్రిన్సిపాల్ మల్లికార్జున, ఆర్ఎస్‌డీహెచ్ రవికిషోర్, వ్యాపాయ ఉపాధ్యాయులు మధు, వినోద్‌లు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో ఇలాంటి ఎన్నో విజయాలు సాధించాలని వారు విద్యార్థిని అభినందించారు.

రాష్ట్రషస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు విద్యార్థులు ఎంపిక

ఐరాల, డిసెంబర్ 16 ప్రభాతవార్త:

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ అండర్-14, అండర్-17 పోటీలకు ఐరాల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం విజయలక్ష్మి తెలిపారు. ఇటీవల రామచంద్రాపురం మండలం సొరకాలయపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ క్రీడాకారుల ఎంపిక పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈమేరకు అండర్-17 జట్టుకు ఉదయ్‌కుమార్, తులసి, రూప, వర్షిణిలు ఎంపికైట్లు తెలిపారు. అలాగే అండర్-14 కు వంశీకృష్ణ, రోహిత్, మౌనిక, యువశ్రీ, దివ్యశ్రీలు ఎంపికైనట్లు ఆమె తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు శ్రీకాకుళం, పశ్చిమ గోదావరి జిల్లాలో జరగబోవు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని పాఠశాల పీడీలు దేవా, శివలు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులను పాఠశాల ఉపాధ్యాయులు, పీఎంసీ ఛైర్మన్ రవీంద్రరెడ్డిలు అభినందించారు.

ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

– పిఇఎస్ వైద్య కళాశాల డీన్ డా॥ కృష్ణారావు

కుప్పం, డిసెంబర్ 16 ప్రభాతవార్త :

జూనియర్ విద్యార్థుల పట్ల సీనియర్లు ర్యాగింగ్ లాంటి వికృత చేష్టలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పిఇఎస్ వైద్య కళాశాల డీన్ మరియు ప్రిన్సిపాల్ డా॥ హెచ్ఆర్ కృష్ణారావు హెచ్చరించారు. ఈనెల 19న నూతన బ్యాచ్ ఎంబిబిఎస్ విద్యార్థులకు తరగతులు ప్రారంభం కానున్న నేపథ్యంలో శుక్రవారం కళాశాలలో ర్యాగింగ్ వ్యతిరేక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా డీన్ మాట్లాడుతూ పిఇఎస్ వైద్యకళాశాల క్యాంపస్ ర్యాగింగ్ రహితమైన క్యాంపస్ అన్నారు. కళాశాలలో ర్యాగింగ్ వ్యతిరేక కమిటీ సభ్యులు, హాస్టల్ వార్డెన్లు, సెక్యూరిటీ సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. సమావేశంకు హెచ్ఓడిలు, చీఫ్ వార్డెన్, హాస్టల్ వార్డెన్లు, యాంటీ ర్యాగింగ్ కమిటీ సభ్యులు, పోలీసులు, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

వైద్యంకు అత్యంత ప్రాధాన్యత

– కలెక్టరేట్‌లో ఉద్యోగుల మెడికల్ క్యాంపు ప్రారంభించిన కలెక్టర్ హరినారాయణన్

చిత్తూరు, డిసెంబర్ 16 ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రజల వైద్యం, ఆరోగ్య విషయాలపై అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని కలెక్టర్ హరినారాయణన్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల కోసం కలెక్టరేట్‌లోని స్పందన మీటింగ్ హాలులో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును శుక్రవారం కలెక్టర్ హరినారాయణన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానంగా మహిళల్లో అనిమీయా కేసులు లేకుండా చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా ముందుకు వెళ్తుందన్నారు. జిల్లాలోని ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా వుండాలని ఆశిస్తూ మొదటగా కలెక్టరేట్‌లో ఈ మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి ఉద్యోగులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో పలువురు మహిళా ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారని వారికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు పంపిణీ చేస్తామన్నారు. ఈ మెడికల్ క్యాంపులో డిఆర్ఓ రాజశేఖర్ పాల్గొని వైద్యులతో పరీక్షలు చేసుకొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఉద్యోగలు, వైద్యాధికారులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఉదయం ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం కల్పిద్దాం

–రాత్రి పారిశుద్ధ్య పనులు పరిశీలించిన మేయర్ డా॥శిరీష

తిరుపతి కార్పొరేషన్, డిసెంబర్ 1, ప్రభాతవార్త

ప్రతి రోజు నగర ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందించేందుకు కృషి చేయాలని నగర పాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష పారిశుద్ధ్య సిబ్బందిని ఆదేశించారు. గురువారం అర్ధరాత్రి నుంచి శుక్రవారం ఉదయం వరకు నగరంలో జరిగిన నైట్ స్వీపింగ్ పనులను తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష పరిశీలించారు. గురువారం రాత్రి ఆర్టీసీ బస్టాండ్, రైల్వే స్టేషన్ రోడ్డు, ఎంఆర్‌పల్లి సర్కిల్, బాలాజీ కాలనీ, టౌన్ క్లబ్ సర్కిల్, నెహ్రూ నగర్, పాత అలిపిరి రోడ్డు తదితర ప్రదేశాల్లో జరుగుతున్న నైట్ స్వీపింగ్ పనులను పరిశీలించారు. రాత్రులలో జరుగుతున్న నైట్ స్వీపింగ్ గురించి శానిటరీ సూపర్‌వైజర్లు చెంచయ్య, సుమతిని అడిగి తెలుసుకున్నారు. నగరం హోటల్స్, టిఫిన్ అంగడి, టి స్టాల్స్ వారితో మాట్లాడుతూ మీ షాపులు వద్ద పరిసరాలు ప్రాంతాలలో తడి, పొడి చెత్తలు కొరకు డబుల్ బిన్ ఏర్పాటు చేసుకుని నగర పాలక పారిశుద్ధ కార్మికులకు అందించాలని ఆదేశించారు. శానిటరి సూపర్‌వైజర్ ఉద్దేశించి ఇండోర్, భువనేశ్వర్, మైసూర్ నగరాల కన్నా మన తిరుపతి అందరికీ ఆదర్శంగా నిలవాలని ఆదేశించారు. నగరంలో ప్రతి ఉదయం ఆహ్లాదకరంగా ఉండడానికి, తాజా వాతావరణాన్ని అందించడానికి నగరంలో నైట్ స్వీపింగ్ పనులను బాగా జరగాలని తెలియజేసారు. మేయర్ శిరీష వారితో పాటు శానిటరీ సూపర్‌వైజర్లు చెంచయ్య, సుమతి తదితరులు ఉన్నారు.

అమర రాజా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో స్కిల్స్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్

రేణిగుంట, డిసెంబరు 16 ప్రభాతవార్త:

రేణిగుంట మండలం కరకంబాడి అమరరాజా సంస్థ ప్రధాన కేంద్రం మద్దతుతో రాజన్న ట్రస్టులో స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ ఇస్తున్నట్లు ప్రతినిధులు తెలిపారు. 2014లో అమరరాజా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ని పేటమిట్ట గ్రామం, పూతలపట్టు మండలం, చిత్తూరు జిల్లాలో స్థాపించారు. ఇప్పటి వరకు ఈ సంస్థ ద్వారా(12 బ్యాచ్‌లు) 1561 మంది నిరుద్యోగ యువత తమ ట్రైనింగ్ పర్తి చేసుకున్నారు. ట్రైనింగ్ పూర్తి చేసుకున్న వారికి అమరరాజా సంస్థలో పర్మనెంట్ ఉద్యోగ అవకాశం కల్పించారు. స్కిల్ డెవలప్‌మెంట్‌లో 14 బ్యాచ్‌లో 1000 మంది నిరుద్యోగ యువత శిక్షణ పొందుతున్నారని అమరరాజా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ డీన్ రవికుమార్ తెలియజేశారు. ప్రస్తుతం అమరరాజా స్కిల్ డెవలప్‌మెంట్‌సెంటర్‌లో పదో తరగతి, ఇంటర్ పాస్, ఫెయిల్ అయిన నిరుద్యోగ యువతి, యువకులు(27వ బ్యాచ్) అడ్మిషన్స్ ప్రారంభించారన్నారు. ఎంపికైన విద్యార్థులకు శిక్షణ కాలంలో నెలకు రూ.7500ల నుంచి రూ.11853 వరకు పరిమిత వేతనం(స్టైపన్డ్) ఇస్తారన్నారు. దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 24వ తేదీ వరకు అవకాశం ఉందన్నారు. ఇతర వివరాల కోసం కింది నంబర్లను సంప్రదించాలన్నారు. 9100477371, 9704406884, 9739290499.

ఇక్కడే వేదవిద్య నభ్యసించా...

వెంకన్న ఆశీస్సుతో పెద్దజీయర్‌గా సేవలు –113మంది వేద విద్యార్థులకు సర్టిఫికెట్లు, వెండి డాలర్లు ప్రదానం

తిరుమల,డిసెంబర్ 16 ప్రభాతవార్తప్రతినిధి:

1960లో వేదవిజ్ఞానపీఠంలో వేదవిద్యనభ్యసించాను. కలియుగప్రత్య క్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తిరుమల ఆలయంలో పెద్దజీయర్‌గా సేవలందిస్తు న్నానని